Published from Kakinada

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లికి సారె సమర్పించిన శ్రీ ప్రతాప్ స్వామీజీ

కాకినాడ KAKINADA | సంపుటి:01 | సంచిక:111 | శనివారం | మే 10, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-

Vol.No.01 | Issue No. 111 | Saturday | 10 May 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana





ఉరవకొండ నియోజకవర్గం చాయాపురంలో హంద్రీనీవా సుజల ప్రవంతి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన సీఎం

# జూలై 10న హంద్రీనీవా నీరు విడుదల



**-పనుల పూర్తికి రూ. 3,873 కోట్లు ఖర్చు చేస్తున్నాం**
**-ప్రాజెక్టు పూర్తయితే ఫేజ్ 1లో 1,98,000 ఎకరాలకు, ఫేజ్ 2లో 4,04,500 ఎకరాలకు సాగునీరు**
**-గత పాలకుల నిర్లక్ష్యంతో హంద్రీనీవా ప్రశ్నార్థకం-కూటమి ప్రభుత్వం వచ్చాక శరవేగంగా పనులు**
**-సీఎం చంద్రబాబు నాయుడు**
**-దేశ రక్షణలో అసువులు బాసిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించిన సీఎం చంద్రబాబు**

ప్రజాభూమిప్రతినిధి,ఉరవకొండ

జూలై 10న హంద్రీనీవా సుజల ప్రవంతి ద్వారా నీటిని విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రాజెక్టులో ఫేజ్ - 1, 2 కింద 554 కి.మీ. మేర కాలువ లైనింగ్, వెడల్పు పనులకు రూ.3,873 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ఐదేళ్లు హంద్రీ నీవా పనులు ఆగిపోయాయని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పనులను శరవేగంగా పూర్తి చేస్తోందని అన్నారు. పోలవరం-బనకచర్ల పూర్తయితే సీమలో కరువు అనే మాట వినబడదని, రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరు అందుతుందని అన్నారు.

మిగతా 2లో

## కశ్మీర్ బోర్డర్‌లో ఏపీ జవాన్ వీరమరణం

ప్రజాభూమి, శ్రీ సత్య సాయి జిల్లా ,గోరంట్ల మండలం



శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలంలోని కల్లితండాకు చెందిన అగ్నివీర్ జవాన్ మురళీ నాయక్ (24) వీరమరణం చెందారు. శ్రీరామ్ నాయక్, జ్యోతిబాయిలకు మురళి నాయక్ ఒక్కరే సంతానం. జవాన్ మురళీ నాయక్ మృతితో, కల్లితండాలో అతని ఇంటి వద్ద కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో విషాదఛాయలు అలుముకున్నాయి.ఐదుగురు చొరబాటుదారులను హతమార్చి: మురళీ నాయక్ 2022 అక్టోబర్‌లో మొదటిసారి అగ్నివీర్‌కు సెలెక్ట్ అయ్యారు. మహారాష్ట్రలోని నాసిక్ లో విధులు నిర్వహించేవాడు. ప్రస్తుతం జమ్మూ కశ్మీర్ బార్డర్‌లో విధులు నిర్వహిస్తుండగా, గురువారం రాత్రి చొరబాటుదారులను అడ్డుకునే క్రమంలో జరిగిన ఎదురుకాల్పుల్లో మురళీ నాయక్ ఐదుగురు చొరబాటుదారులను హతమార్చారు. అక్కడ జరిగిన ఎదురు కాల్పుల్లో మురళీ నాయక్ వీరమరణం పొందారు.దేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ శాసనసభ నియోజకవర్గం గోరంట్ల మండలానికి చెందిన మురళీ నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్‌కు నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు సీఎం ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మురళీనాయక్ తల్లిదండ్రులతో ఫోన్‌లో మాట్లాడి సీఎం వారిని పరామర్శించారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన మురళీ త్యాగాన్ని దేశమంతా గుర్తుపెట్టుకుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. 25 ఏళ్ల వయసులోనే దేశం కోసం అమరుడైన మురళీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం తెలిపారు. వీరజవాన్ మురళీ తల్లిదండ్రుల ఆవేదన తీర్చలేనిది అయినా, ధైర్యంగా ఉండాలని ముఖ్యమంత్రి వారిని కోరారు. జవాను మురళీనాయక్ వీరమరణాన్ని జాతి మరచిపోదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మురళీనాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానన్నారు. మురళీనాయక్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మిగతా 2లో

## నా జీతం .. మీ జీవితం కోసం : పవన్ కల్యాణ్

ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి:-



పిఠాపురం నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకంతో శాసనసభ్యుడిగా గెలిపించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధి తోపాటు సమస్యలను పరిష్కరించడం నా బాధ్యత' అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.పిఠాపురం ప్రజలు ఇచ్చిన అధికారం ద్వారా వచ్చిన జీతాన్ని అక్కడే వినియోగించాలని నిర్ణయించుకున్నాను... అందులో భాగంగా నియోజకవర్గం పరిధిలోని తల్లిదండ్రులు లేని బిడ్డల భవిష్యత్తు కోసం ఆ మొత్తం ఇస్తున్నట్టు తెలిపారు. పదవి ఉన్నంతకాలం వచ్చే జీతం మొత్తాన్ని ఆ బిడ్డల సంక్షేమానికి వినియోగించనున్నట్టు స్పష్టం చేశారు.శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గానికి చెందిన 42 మంది అనాథ పిల్లలకు ఆయన తన వేతనం నుంచి ఒక్కొక్కరికీ నెలకి రూ. 5 వేల చొప్పున రూ. 2,10,000 ఆర్థిక సాయం అందించారు. జీతంలో మిగిలిన మొత్తాన్ని కూడా వారి బాగోగులు చూసేందుకే ఖర్చు చేయనున్నట్టు ప్రకటించారు. శుక్రవారం అందుబాటులో ఉన్న 32 మందికి స్వయంగా సాయాన్ని అందజేశారు.మిగిలిన పది మందికీ జిల్లా యంత్రాంగం ద్వారా ఆ మొత్తాన్ని అందిస్తామని తెలిపారు. ప్రతి నెలా ఈ సాయం వారి ఇళ్ల వద్దే అందించేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని శాసన సభ్యుడిగా ఎన్నికైన తర్వాత వేతనం తీసుకోకూడదని నిర్ణయించుకున్నాను. ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలన్న భావనతోనే వేతనం తీసుకున్నాను.

మిగతా 2లో

## ఎవరీ బద్రీ.. బద్రీనాథ్..?




**-బియ్యం మాఫీయా గాళ్లతో లింకేంటి...**
**-బద్రీ తో బంధుత్వమా... బేరాలున్నాయా..?**
**-అర్ధరాత్రి అక్కడ రచ్చ దేనికోసం...**
**-ఆ మాఫీయా వాళ్ళ కోసం బెదిరింపులెందుకో...**
**-బద్రీనాదే ఉన్నాడా...ఆ పేరును బధనాం చేస్తున్నారా...**
**-పామర్రు టు సింగ్ నగర్ కథేమిటీ...**
**-తిరువూరు టు తాడిగడప వ్యవహారమేమిటో...**
**-రాణిగారి తోట...పటమటలో మాఫీయా లీల లేల...**
**-మాఫీయా గుట్టు విప్పితే మనుష్యులనే లేపేస్తారా...**
**-రేషన్ మాఫీయా చేస్తూ సుఫారీ ల బేరాలు కూడా చేస్తారా..**
**-బుడమేరు వరదల్లో బ్లాక్ మెయిల్ చేసిందెవరు...**
**-అడిగిందే...చెప్పిందే వినాలని హుకుం జారీ చేసిందెవరు...**
**-మాట వినకపోతే ఏదయినా చేస్తారా...**
**-ఆ ఇద్దరే అప్పుడు..ఇప్పుడు శాశిస్తారా...**
**-బాపట్లలో 40 లక్షల మాటేమిటో..**
**-రేషన్ బియ్యం మాఫీయా ఇంతలా ఉందా...**
**-విజిలెన్స్ కూడా ఉకొట్టాల్సిందేనా...**
**-కులం కార్డు ఉంటే కోటా బియ్యం కొట్టేయ్యేచ్చా...**
**-ఆయన పేరుతో చేస్తున్న అరాచకాలు ఏమిటీ...**
**-ఆయన కే మచ్చతెచ్చిపెడు తుంటే...**
**-ఎవరా పెద్దాయన... ఏమిటీ పోయే కాలం...**

సమగ్ర కథనం ..త్వరలో

## 400 డ్రోన్‌లతో పాకిస్థాన్ దాడి

**పౌర విమానాలను రక్షణ కవచంగా వాడుకుంది: విక్రమ్ మిస్రీ**

**-భారత్‌లోని 36 సరిహద్దు ప్రాంతాలపై పాకిస్థాన్ డ్రోన్ల దాడి**
**-300-400 డ్రోన్లతో గురువారం రాత్రి దాడులకు పాల్పడిన పాక్**
**-భారత సైనిక స్థావరాలు, ప్రార్థనా మందిరాలే లక్ష్యంగా దాడులు**
**-పౌర విమానాలను రక్షణ కవచంగా పాక్ వాడుతోందని భారత్ ఆరోపణ**



న్యూఢిల్లీ: భారత్‌లోని కీలక సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ గురువారం రాత్రి భారీ స్థాయిలో డ్రోన్ల దాడికి పాల్పడిందని భారత ప్రభుత్వం వెల్లడించింది. జమ్ముకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లోని సుమారు 36 ప్రాంతాలపై 300 నుంచి 400 డ్రోన్లను ప్రయోగించిందని భారత సైన్యం తెలిపింది. ఈ దాడుల వెనుక భారత గగనతల రక్షణ వ్యవస్థలను పరీక్షించడం, నిఘా సమాచారాన్ని సేకరించడమే పాక్ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొంది. 'ఆపరేషన్ సిందూర్' కు సంబంధించిన వివరాలను వెల్లడించేందుకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లు ఈ సంచలన విషయాలను తెలిపారు. గురువారం రాత్రి పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు దిగి, నియంత్రణ రేఖ వెంబడి ఉల్లంఘనలకు పాల్పడుతూ భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు ప్రారంభించిందని వారు వివరించారు. పాక్ వైపు నుంచి వచ్చిన అనేక డ్రోన్లను భారత బలగాలు కూల్చివేశాయని, ఈ ఘటనల్లో పలువురు గాయపడ్డారని వారు పేర్కొన్నారు. పంజాబ్ సరిహద్దుల్లో పూర్తి అప్రమత్తత కొనసాగుతోందని, పాక్ దాడులను భారత వాయుసేన సమర్థంగా అడ్డుకుందని తెలిపారు. దాడుల కోసం టర్కీకి చెందిన 'ఆసిస్‌గార్డ్ సోంగర్' రకం డ్రోన్లను పాకిస్థాన్ ఉపయోగించినట్లు ప్రాథమిక సమాచారం ద్వారా తెలిసిందన్నారు.

మిగతా 2లో

ప్రజాభూమి

## ఇరిగేషన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

ప్రజాభూమి పలాస:
పలాస నియోజకవర్గం వజ్ర కొత్తూరు మండలంలో ఎన్ఆర్ఈ జీఎస్ ద్వారా మంజూరైన ఇరిగేషన్ పనులకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష శుక్రవారం శంకుస్థాపన చేశారు రూ.1.65



కోట్లతో కోట్లతో పెద్ద బాడం నగరంపల్లి సీతాపురం పెద్ద బంద పాడు గ్రామాలలో ఇరిగే షన్ పనులను శ్రీకారం చుట్టారు ఓటమి అభివృద్ధి పను లకు త్యాగాలు చూస్తుందని కొనిఆడారు.

# సంపాదకీయం



## ఎస్ -400.. భారత్ చేతిలో సుదర్శన చక్రం..

భారత పశ్చిమ, ఉత్తర ప్రాంతాల్లోని కొన్ని సైనిక స్థావరాలు, అవంతిపోరా, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, లూధియానా, భుజ్‌తో సహా పలు ప్రాంతాలపై దాడులకు పాకిస్తాన్ యత్నిస్తుంది. అయితే పాకిస్తాన్ నుంచి జరుగుతున్న డ్రోన్లు, మిస్సైళ్ల దాడికి భారతదేశ ఎస్-400 వైమానిక రక్షణ వ్యవస్థ సమర్ధవంతంగా తిప్పికొడుతుంది. దాయాది దేశానికి భారత్ శక్తిని చూపిస్తుంది. ఈ క్రమంలోనే ఎస్-400 సుదర్శన్ చక్ర గగనతల రక్షణ వ్యవస్థ గురించి విశేషాలను ఇప్పుడు తెలుసుకుందాం...

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత త్రివిధ దళాలు ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్తాన్, పీవోకేలోని 9 ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఉగ్ర స్థావరాలపై దాడులతో తట్టుకోలేని పాకిస్తాన్... భారతదేశంలోని సరిహద్దు రాష్ట్రాలపై క్షిపణి, డ్రోన్లతో దాడికి ప్రయత్నాలు చేస్తూనే ఉంది. భారత పశ్చిమ, ఉత్తర ప్రాంతాల్లోని కొన్ని సైనిక స్థావరాలు, అవంతిపోరా, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, లూధియానా, భుజ్‌తో సహా పలు ప్రాంతాలపై దాడులకు పాకిస్తాన్ య త్నిస్తుంది. అయితే పాకిస్తాన్ నుంచి జ రుగుతున్న డ్రోన్లు, మిస్సైళ్ల దాడికి



భారతదేశ ఎస్-400 వైమానిక రక్షణ వ్యవస్థ సమర్ధవంతంగా తిప్పికొడుతుంది. భారత్‌లో భారీ విధ్వంసానికి పాక్ చేసిన ప్రయత్నాలకు అడ్డుకట్టవేస్తుంది.
పాకిస్తాన్ డ్రోన్లు, మిస్సైళ్లను ఎక్కడికక్కడే కూల్చివేస్తూ దాయాది దేశానికి భారత్ శక్తిని చూపిస్తుంది. అయితే ఎస్-400ను సుదర్శన్ చక్రగా వ్యవహరిస్తుంటారు. అయితే పురాణాలు ప్రకారం విష్ణుమూర్తి సుదర్శన చక్రం ఎంతో శక్తివంతమైనది... అందుకేనేమో ఎస్-400 వైమానిక రక్షణ క్షిపణి వ్యవస్థను ఎస్-400 సుదర్శన్ చక్ర అని కూడా పిలుస్తుంటారు.ఈ క్రమంలోనే ఎస్-400 సుదర్శన్ చక్ర గగనతల రక్షణ వ్యవస్థ గురించి విశేషాలను ఇప్పుడు తెలుసుకుందాం... రష్యా నుంచి కొనుగోలు చేసిన ఎస్–400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్‌కు భారత బలగాలు ''సుదర్శన్ చక్ర'' గా పిలుస్తున్నాయి. ఐదు ఎస్-400 స్క్వాడ్రన్‌ల కోసం రూ. 35,000 కోట్ల ఒప్పందంపై 2018లో భారత్ సంతకం చేసింది. ఇప్పటివరకు భారత్ ఐదు స్క్వాడ్రన్లను కొనుగోలు చేయగా... వాటిలో మూడు ఇప్పటికే పనిచేస్తున్నాయి. 2026 నాటికి మరో రెండు అందుబాటులో వస్తాయని భావిస్తున్నారు.

ఎస్-400 సుదర్శన్ చక్ర వైమానిక రక్షణ క్షిపణి వ్యవస్థ.. ఐఏఎఫ్‌కు చెందిన కమాండ్, కంట్రోల్ నెట్‌వర్క్‌తో అనుసంధానించబడి ఉంటుంది. ప్రతి S-400 స్క్వాడ్రన్‌లో రెండు బ్యాటరీలు ఉంటాయి. ఒక్కదానిలో ఆరు లాంచర్లు, అధునాతన రాడార్, ఒక నియంత్రణ కేంద్రంతో అమర్చబడి ఉంటాయి. ఒక్కో బ్యాటరీ నుంచి గరిష్టంగా 128 క్షిపణులను ప్రయోగించవచ్చు.

ఐదు నిమిషాల్లో మోహరించగల ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ పరిధి 400 కి.మీలు ఉండగా... ఏకంగా 600 కిలోమీటర్ల దూరం నుంచి దూసుకొచ్చే డ్రోన్లను, క్షిపణులను ఇది ముందే పసిగట్టగలదు. ఇది 30 కి.మీ వరకు ఎత్తులో ఉన్న స్టెల్త్ ఎయిర్‌క్రాఫ్ట్, ఫైటర్ జెట్‌లు, డ్రోన్‌లు, క్రూయిజ్/ బాలిస్టిక్ క్షిపణులు వంటి వైమానిక ముప్పులను గుర్తించడం, ట్రాక్ చేయడం, వాటిని సమర్ధవంతంగా ఎదుర్కోవడం చేయగలదు. అందుకే ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ డ్రోన్‌లు, మిస్సైళ్లతో దాడులకు పాల్పడుతుందని అంచనా వేసిన భారత సైన్యం... పాక్‌తో సరిహద్దు పంచుకుంటున్న రాష్ట్రాల్లో ఈ ఆయుధ వ్యవస్థను మోహరించింది.



# జూలై 10న హంద్రీనీవా నీరు విడుదల

మొదటిపేజీ తరువాయి

అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజక వర్గం చాయాపురంలో హంద్రీనీవా సుజల స్రవంతి పనులను క్షేత్రస్థాయిలో సీఎం పరిశీ లించారు. అనంతరం చాయాపురంలో నిర్వహించిన ప్రజావేదికలో పాల్గొన్నారు. దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని సీఎం చంద్రబాబు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సీఎం మాట్లాడారు. సీమను రతనా లసీమ చేస్తానని ఆరోజే చెప్పా 1996, మార్చి 11వ తేదీన నేను ఉరవకొండ నియోజకవర్గంలో హంద్రీనీవాకు శంకుస్థా పన చేశాను. మనందరి ప్రియతమ నేత ఎన్టీఆర్ కల హంద్రీనీవా. ఆనాడు రాయలసీ మకు నీరు లేదు. ఎడారిగా మారిపోతుందని అందరూ చేతులెత్తేశారు. అలాంటి పరిస్థితు ల్లో నమ్మకం కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్. ఆనాడు కృష్ణా జలాలను బచావత్ అవార్డు ప్రకా రం కేటాయించేవారు. మిగులు జలాలు వాడుకునే అవకాశం ఏపీకి ఉందని భావించిన ఎన్టీఆర్ హంద్రీనీవా, గాలేరు, నగరి, తెలుగుగంగ వంటి ప్రాజెక్టులు తెచ్చి సీమ దశదిశా మార్చే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత నేను ముఖ్యమంత్రి అయ్యాక సీమకు ఏం చేయాలో అన్నీ చేశాను. ఈ జిల్లాకు నేను ఎప్పుడు వచ్చినా ప్రత్యేకంగా ఈల సౌండ్ వస్తుంది. ప్రజలు పరుగెత్తుకొచ్చి జిందాబాద్ కొడతారు. ఈ జిల్లా రూపురేఖలు మార్చాలని నిర్ణయించాను. ఒకప్పుడు ఇక్కడ వేరుశెనగ పంటే వేసేవారు. పదేళ్లలో రెండేళ్లు మాత్రమే పంట వచ్చేది. నాయకులు నా దృష్టికి తెస్తే రైతులకు నష్ట పరిహారం ఇచ్చాం. నాకింకా గుర్తుంది. ఒకసారి కరువు వచ్చి మనుషులకు, పశువులకు నీరు లేదు. పశువుల కోసం చెరువుల దగ్గర క్యాంపులు పెట్టాం. కోస్తా నుంచి గడ్డి తెచ్చి పశువులను కాపాడాం. రాయలసీమ రాళ్ల సీమ అని చాలామంది అన్నారు. రతనాల సీమ చేస్తానని ఆరోజు చెప్పాను. మొన్నటి ఎన్నికల్లో కూటమికి జిల్లా వాసులు పట్టం కట్టారు. చెప్పిన గంటలోనే జీవో ఇచ్చానీరు ఉంటేనే ఏదైనా సాధ్యం . నీటి వనరుల కోసం హంద్రీనీవాను వెడల్పు చేస్తానని చెప్పిన గంటలో జీవో ఇచ్చాను. అదే సమ యంలో 37 శాతం పనులు పూర్తి చేశా ను. 2014లో మేం గెలిచాక సీమ ప్రాజెక్టులపై దృష్టి పెట్టాం. కియా పరిశ్రమను ఏపీకి రమ్మంటే నీళ్లు ఎక్కడున్నాయో చెప్పమ న్నారు. ఆరు నెలల సమయం తీసుకుని గొల్లపల్లి ప్రాజెక్టు పూర్తిచేసి ఐదేళ్లలోనే కరువు జిల్లాకు కియా వచ్చేలా చేశాం. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో ఒక్క రూపాయి ఖర్చు పెట్టారా, ఒక్క రోడ్డుకైనా మట్టి వేశారా, గుంటలు పూడ్చారా, కాల్వల్లో గంప మట్టి తీశారా ... అలాంటి ప్రభుత్వాల వల్ల ప్రజలకు ఒరిగేది ఏమీ ఉండదు. మీలో ఆనందానికి హంద్రీనీవానే కారణం2014-19 మధ్యకాలంలో ఇక్కడ ఇరిగేషన్ కోసమే రూ. 70 వేల కోట్లు ఖర్చు చేశాం. ఒక్క రాయలసీమలోనే రూ. 12, 441 కోట్లు ఖర్చు చేశాం. హంద్రీనీవాలో రూ. 4,200 కోట్లు ఖర్చు చేశాం. 10 మీటర్ల నుంచి 16. 5 మీటర్ల వెడల్పు చేశాం. 40 టీఎంసీ నీరు తెచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ సీజన్ లోనే పనులు పూర్తి చేస్తాం. 23 నుంచి 34 ప్యాకేజీలు పనులు పూర్తయ్యాయి. గొల్లపల్లి, మడకశిర బ్రాంచ్ కెనాల్ పూర్తిచేశాం. చెర్లోపల్లి , జీడిపల్లి ప్రాజెక్టులు పూర్తిచేశాం. హంద్రీనీవా ప్రాజెక్టు కోసం 512 ఏజెన్సీలు పనిచేస్తున్నాయి. మొత్తంగా 1040 మిషన్లు పనిచేస్తున్నాయి. మొన్నటి వరకూ పుట్టపర్తి చుట్టుపక్కల నీరు కనిపించేది కాదు. ఇప్పుడు ఎక్కడ చూసినా నీరు కనిపిస్తుంటే ఆనందంగా ఉంది. ఒకప్పుడు ఇక్కడి జనం దిగాలుగా ఉండేవారు. ఇప్పుడు హుషారుగా ఉన్నారు. నీరు అందడంతోనే మీలో ధైర్యం వచ్చింది. అందుకు హంద్రీనీవానే కారణం. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి కుప్పం వరకూ హంద్రీనీవా 770 కిలోమీటర్లు పొడవుంది. ఇది ఆసియాలోనే పొడవైనది.ప్రాజెక్టు పూర్తయితే ప్రతి ఎకరాకు సాగునీరుప్రాజెక్టు పూర్తయితే ఫేజ్-1 కింద కర్నూలు జిల్లాలో 77,094, నంద్యాల జిల్లాలో 2,906, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాలు... మొత్తం 1,98,000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఫేజ్-2 కింద అనంతపురం జిల్లాలో 33,617, సత్యసాయి జిల్లాలో 1,93,383, కడప జిల్లాలో 37,500, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాలు కలిపి మొత్తం 4,04,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈ నీటితో హార్టికల్చర్ పంటలు వేసుకుంటే రైతాంగం ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఇజ్రాయిల్ దేశంలో అప్పట్లోనే మైక్రో ఇరిగేషన్ తో పంటలు పండించేవారు. ఈ విధానానికి దేశంలో మనమే మొదటిగా శ్రీకారం చుట్టాం. గత ఐదేళ్లలో డ్రిప్ , మైక్రో ఇరిగేషన్ పథకాలు ఇవ్వలేదు. దేశంలోనే 90 శాతం డ్రిప్ ఇరిగేషన్ కు సబ్సిడీ ఇచ్చేది ఏపీ ప్రభుత్వమే . పోలవరం-బనకచర్ల పూర్తయితే రాష్ట్ర ముఖచిత్రం మారిపోతుంది. 2 వేల టీఎంసీల నీరు గోదావరి నుంచి సముద్రంలోకి పోతోంది. అందులో 300 టీఎంసీ నీరు మనం తెచ్చుకోగలిగితే రాష్ట్రమంతా సస్యశ్యామలం అవుతుంది. ప్రతి ఎకరాకు నీరు అందుతుంది. రైతులు బంగారం పడిస్తారు. ప్రాజెక్టు కోసం రూ. 81 వేల కోట్లు కావాలి. సంకల్పం ఉంటే అదే దారి చూపుతుంది. పోలవరం నుంచి బనకచర్ల వరకూ నీరు తెస్తే నా జీవితం సార్ధకమవుతుంది. దేశాన్ని రక్షించే సమర్ధ నాయకుడు మోదీదేశాన్ని రక్షించే శక్తి ప్రధాని మోదీకి ఉందని ఇటీవల అమరావతి సభలో నేను చెప్పాను. మనదేశం టెర్రరిజా నికి వ్యతిరేకం. పహల్గామ్ ఘటనలో ఆడబిడ్డలు, పిల్లల ముందు మగవారిని కిరాతకంగా పొట్టనపెట్టుకున్నారు . తీవ్రవా దానికి ప్రపంచంలో చోటు లేదని ప్రధాని మోదీ చెప్పారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ తో టెర్రరిస్టు లను హతం చేసింది. పాకిస్తాన్ మనపై దాడులు చేస్తూ కవ్వింపు చర్యలకు దిగుతోంది. దేశ రక్షణలో భాగంగా మన తెలుగుబిడ్డ మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధించింది. అతని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్ధిస్తున్నాను. మురళీ నాయక్ కుటుం బానికి అండగా ఉంటాం. ఎందరో యువకులు రక్షణశాఖలో చేరుతున్నారు. సైన్యానికి మనమంతా అండగా ఉండాలి. వారి పోరాటానికి మద్దతివ్వాలి. ప్రపంచంలో హింసకు తావులేదు. ప్రగతిలో పోటీ పడాలి. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలి కానీ సమస్యలు సృష్టించడం సరికాదు. రాష్ట్రమంతటా సంక్షేమ ఫలాలురాష్ట్రంలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయి. 63 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నాం. ఇందుకోసం రూ. 33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ప్రతి కుటుంబానికి ఇల్లు, మంచినీటి కుళాయి , మరుగుదొడ్లు, కరెంటు, దీపం కింద గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలన్నదే నా లక్ష్యం. ఇప్పటికే 200కు పైగా అన్నాక్యాంటీన్లు ఏర్పాటు చేశాం. దీపం 2 పథకం కింద 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. మత్స్యకారులకు రూ. 20 వేలు వేశాం. 16 వేలకు పైగా టీచరు పోస్టులు భర్తీ చేయబోతున్నాం. రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఏడాదిలో మూడు విడతల్లో రూ. 20 వేలు పెట్టుబడి సాయం అందిస్తాం. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ. 15 వేలు అందిస్తాం. వాట్సాప్ గవర్నె న్స్ ద్వారా పౌరులకు ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. భద్రత విషయంలోనూ కఠినంగా వ్యవహరిస్తున్నాం. ఆడబిడ్డల జోలికొస్తే నేరస్థుల పనిపడతాం. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి. త్వరలో హెల్త్ డిజిటల్ కార్డులు అందుబాటులోకి తెస్తాం. గుంతల రోడ్లు గత పాలకుల ఎలా పాలించారో చెప్పాయి. ఎన్డీఏ ప్రభుత్వం రాగానే రాష్ట్రమంతటా గుంటలు పూడ్చాం. ఉరవకొండలో అభివృద్ధి పరుగులుఉరవకొం డకు టెక్స్ టైల్ పార్క్ మజూరు చేస్తున్నాం. గొట్టిపాడు దగ్గర బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాం. కొట్టాలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేస్తున్నాం. జీడిపల్లి నిర్వాసితులకు వెంటనే పరిహారం అంది స్తాం. 40 వేల ఎకరాల్లో మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు పునరుద్ధరిస్తాం. రామసాగరం బ్రిడ్స్ ,జీడిపల్లి, భైరవారి తిప్ప , పేరూరు సహ అన్నింటికి ప్రాధాన్యత ఇచ్చి పూర్తిచేస్తాం. చాయాపురం గ్రామాభివృద్ధికి ప్రభుత్వ పరంగా సహాయం అందిస్తాం. పీ4తో పేదరిక నిర్మూలనకు శ్రీకారంఅభివృద్ధి వికేంద్రీకరణ గురించి ఆలోచిస్తున్నాను. పేదరికం నుంచి అందరినీ పైకి తేవాలి. నేను అవకాశాలను ఉపయోగించుకుని అంచెలం చెలుగా ఎదిగాను. ఎన్టీఆర్, మోదీ, అంబేడ్కర్, కలామ్, గాంధీజీ లాంటి వారు కూడా ఒకప్పుడు సామాన్యులే. అంబేడ్కర్ కు బరోడా రాజు అండగా నిలబడ్డారు. ఆయనిచ్చిన 12 డాలర్ల డబ్బుతో లండన్ లో లా చేశాడు. రా జ్యాంగం రచించాడు. కలామ్ దేశమే గర్వం చదగ్గర లీడర్ గా ఎదిగారు. . ఆయనకు ఒక అయ్యంగార్ అన్ని విషయాల్లో అండగా నిలబడ్డారు.. సమాజంలో పైకొచ్చిన 10 శాతం మంది కింద స్థాయిలో ఉన్న 20 శాతం మందిని ఆదుకోవాలి. 2029 నాటికి పేదరికం లేని సమాజాన్ని తయారుచేయడం నా లక్ష్యంగా పెట్టుకున్నాను. ఉగాది రోజున పీ4కు శ్రీకారం చుట్టాం. ఆగస్టు 15 నాటికి 20 లక్షల కుటుంబాల బాధ్యత తీసుకునే మార్గద ర్శులను రెడీ చేస్తాం. ఒక మనిషిగా సాటి మనిషికి సాయం చేయాలి. ఈ పవిత్ర కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించా లని సీఎం చంద్రబాబు కోరారు. బంగారు కుటంబానికి ఎంపికైన సాయాపురం గ్రామస్థురాలు పార్వతి మాట్లాడుతూనాకు నలుగురు పిల్లలు. వారిలో ముగ్గురు ఆడపిల్లలు. రెండేళ్ల క్రితం కరెంటు షాక్ కొట్టడంతో మా ఆయన ఆరోగ్యం పాడయ్యింది. ఆయన ఏం సంపాదించలేడు. కూలి పనికి వెళ్లి నేనే కుటుంబాన్ని పోషి స్తు న్నాను. ఉండటానికి ఇల్లు ఇచ్చి, మా ఆయ నకు ఉపాధి కల్పించమని సీఎం గారిని కోరు తు న్నాను. సీఎం చంద్రబాబు: పార్వతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉం టుంది. ఇల్లు కట్టిస్తాం. ఆమె నలుగురు పిల్ల లకు ఒక్కొక్కరికి రూ. లక్ష డిపాజిట్ చేస్తాం. తల్లికి వందనం కింద రూ. 15 వేలు ఇస్తాం. ఆమెకు ఉపాధి, ఆమె భర్తకు ఉద్యోగం ఇచ్చే బాధ్యత మార్గదర్శులు తీసుకోవాలి. అనంతయ్య, మార్గదర్శిరూ. 5 వేల పెట్టుబ డితో వ్యాపారం మొదలుపెట్టి రూ. 250 కోట్ల టర్నోవర్ స్థాయికి నేను చేరాను. 20 ఏళ్లుగా నేను సేవా కార్య క్రమాల్లో ఉన్నాను. వందలాది కుటుం బాలను బంగారు కుటుం బాలుగా తయారుచేశాను. అలాం టి వారిలో ఒకరు ప్రస్తుత అనంత పురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్. పార్వతి కుటుంబానికి అన్ని విధాలా సాయం చేస్తాం. ఆమె భర్తకు మా కంపెనీలో సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగం ఇస్తాం. పిల్లలు ఎంతవరకూ చదువుకున్నా ఆ ఖర్చులు భరిస్తాం. రామకృష్ణ, మార్గదర్శిఏపీ స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా 1500 మంది విద్యార్థులతో ప్రాజెక్టు చేస్తున్నాం. చాయాపురంలో 15 కుటుంబాలను నేను దత్తత తీసుకుంటాను.

## కశ్మీర్ బోర్డర్‌లో ఏపీ జవాన్ వీరమరణం

మొదటిపేజీ తరువాయి



జవాన్ మృతికి ఘననివాళులు: మురళీ నాయక్ మరణించడంతో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మంత్రి సవిత సొంత నిధులతో జవాన్ తల్లిదండ్రులకు రూ.5 లక్షల చెక్కు అందజేశారు. అనం తరం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జవాను తల్లిదం డ్రులను ఫోన్లో ఓదార్చారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, శనివారం మధ్యాహ్నానికి జవాన్ మురళీ నాయక్ పార్థివ దేహం గ్రామానికి చేరుతుందన్నారు. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తామన్నారు. యువతలో స్ఫూర్తిని నింపే విధంగా జవాన్ విగ్రహాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు.

అన్నివిధాలా అండగా ఉంటాం: ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా జమ్మూ కశ్మీర్ యుద్ధభూమిలో పోరాడుతూ మురళీ నాయక్ వీరమరణం పొందడం తనను తీవ్ర ఆవేదనకు గురి చేసిందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మురళీ నాయక్ చూపిన ధైర్య, సాహసాలు రాష్ట్రానికే గర్వకారణమని తెలిపారు. మురళీ నాయక్ కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.మురళీ నాయక్ వీర మరణం పొందడం తీవ్ర వేదనను కలిగిం చిందని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు,హోంమంత్రి వంగలపూడి అనిత, మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు విడిచిన మురళీ నాయక్ వీర మరణం తెలుగు ప్రజలకే కాక దేశ ప్రజలందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. మురళీ నాయక్ ప్రదర్శించిన ధైర్యసాహసాలకు బిగ్ సెల్యూట్ చేశారు. మురళీ నాయక్ కుటుంబ సభ్యులకు మంత్రి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు.మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. దేశం కోసం తన ప్రాణాలను అర్పించి అమరవీరుడైన మురళీ నాయక్‌కి అశ్రు నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మురళి నాయక్ వీర మరణం పొందటం పట్ల సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రగాఢ సంతాపం తెలిపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మురళీ నాయక్‌కు జోహార్లు అన్నారు

## 400 డ్రోన్‌లతో పాకిస్థాన్ దాడి

మొదటిపేజీ తరువాయి

ఈ దాడుల సందర్భంగా పాకిస్థాన్ తన పౌర విమానాలను రక్షణ కవచాలుగా వాడుకుందని భారత రక్షణ శాఖ ప్రతినిధులు తీవ్ర ఆరోపణలు చేశారు. పాకిస్థాన్ డ్రోన్, క్షిపణి దాడులు ప్రారంభించినప్పటికీ, కరాచీ, లాహోర్ మధ్య పౌర విమాన సర్వీసులను నిలిపివేయలేదని వారు తెలిపారు. తమ దాడులకు భారత్ నుంచి ప్రతిస్పందన వస్తుందని తెలిసి కూడా, పౌర విమానాలను అడ్డుపెట్టుకోవడం ద్వారా పాకిస్థాన్ అత్యంత బాధ్యతారహితంగా వ్యవహరిం చిందని అన్నారు.ఇది భారత్-పాక్ అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో ప్రయాణించే విమానాలతో పాటు, పాకిస్థాన్‌లోని పౌర విమానాలకు కూడా సురక్షితం కాదని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, పాకిస్థాన్ ప్రార్థనా మందిరాలను కూడా లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోందని, ప్రపంచాన్ని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోందని వారు ఆరో పించారు. అంతర్జాతీయ విమానయాన నిబంధనలను, ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉం చుకుని భారత వాయుసేన పూర్తి సంయమనంతో వ్యవహరించిందని కల్నల్ సోఫియా ఖురే షీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లు స్పష్టం చేశారు. పాకిస్థాన్ చర్యలను తీవ్రంగా ఖండి స్తు న్నామని, ఇలాంటి కవ్వింపు చర్యలను భారత్ ఉపేక్షించబోదని వారు హెచ్చరించారు.

## నా జీతం .. మీ జీవితం కోసం : పవన్ కల్యాణ్

మొదటిపేజీ తరువాయి

వేతనం రూపంలో తీసుకున్న ఆ మొత్తాన్ని నన్ను గెలిపించిన పిఠాపురం నియోజకవర్గం పరిధిలో కన్నవారు దూరమైన పిల్లల భవిష్యత్తు కోసం, వారి చదువుల ఖర్చు చేయాలనుకు న్నాను. ప్రభుత్వం, పదవి ఉన్నంతకాల జీతం మొత్తం అనాథ బిడ్డల సంక్షేమానికి వినియో గిస్తాను" అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ చైత్ర వర్షిణి తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా మూడో రోజు ముగిసిన టీడీపీ శిక్షణ తరగతులు

ప్రజా భూమి విశాఖపట్టణం



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, యువనాయకులు నారా లోకేష్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన రాజకీయ శిక్షణ కార్యక్రమం మూడో రోజు విజయంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, టీడీపీ పొలిటికల్ యాక్షన్ కమిటీ నాయకులు లక్ష్మణ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కార్యక్రమంలో పాల్గొన్న చింతలపూడి నేతలను ఉద్దేశించిపల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.అధికారం కోసమో ఆర్థిక లాభాలకోసమో రాజకీయాల్లోకి ఎవరూ రాకూడదు.. రాజకీయనాయకుడు అంటే ప్రజలకు సేవకుడై ఉండాలి. ప్రజల సేవే పరమాత్మ సేవగా భావించి రాజకీయాల్లో రాణించే వ్యక్తులే ప్రజల హృదయాలను గెలుచుకొని శాశ్వతంగా రాజకీయాల్లో మనగలరు. ప్రజలే దేవుళ్లు ప్రజాస్వామ్యమే దేవాలయం అనే నినాదంతో పుట్టిన పార్టి టీడీపీ. ప్రజలు కూడు గుడ్డ నీడకోసం అల్లాడకూదని.. నాడు అన్న ఎన్టీఆర్ మహోన్నతమైన ఆశయంతో ముందు సాగి.. పేదల ఉన్నతికి, వారి ప్రగతికి ఎన్నో సంక్షేమ పథకాలను చేపట్టారు. కర్షకులు, కార్మికులకు అక్కచెల్లెమ్మలకు పెద్ద పీట వేస్తూ.. విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారు. మహిళలకు ఆస్తిలో సగభాగంతో పాటు.. 33శాతం రిజర్వేషన్ కల్పించి సమాజంలో స్త్రీలకు సరైన గుర్తింపును ఇచ్చిన ఏకైక పార్టీ టీడీపీ. అన్నగారి ఆశయాలను కొనసాగిస్తూ నవనిర్మాణ సమాజానికి పెద్దపీట వేస్తూ.. నాడే విజన్ 2020 తో ఐటీ విప్లవాన్ని నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు తీసుకు వచ్చి హైదరాబాద్ ను ఐటీకి మేటిగా నిలిపారు మన విజనరీ నాయకుడు చంద్రబాబు నాయుడు గారు. నేడు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి దాదాపు 30 లక్షలకు పైగా రైతులు బిడ్డలు సాఫ్ట్ వేర్ లై హైదరాబాద్ లో ఉద్యోగాలు చేస్తున్నారంటే అది చంద్రబాబు నాయుడుగారి ముందు చూపు. నేడు ప్రపంచాన్ని ఐటీ శాసిస్తుంది.. రాబోయే రోజుల్లో ఏఐ ఏలుతుంది. ముందు చూపు లేని నాయకుడు.. మంచి సమాజం నిర్మిద్దామన్న ఆలోచనలు లేని నాయకులు వారి స్వాలాభాలకోసం ఆలోచిస్తే.. చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమానికి.. ప్రగతి కోసం ప్రతినిత్యం పరితపిస్తారు. .పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, చంద్రబాబు నాయుడుగారి ఆశయాలను కొనసాగిస్తూ.. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి.. భావితరాల భవిష్యత్ కోసం, ప్రగతిశీల సమాజం కోసం, నవ నిర్మాణ సమాజం కోసం టీడీపీ శ్రేణులు కంకణబద్ధులై పనిచేయాలి. దుర్మార్గం, దౌర్జన్యాలను ఎండగడుతూ.. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలను తిప్పి కొడుతూ.. ఉద్వేగబరితమైన పోస్టులతో కాకుండా.. నైతికంగానే దుష్ట నేతలకు బుద్ధివచ్చేలా సమాధానాలు చెబుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకొంటూ ప్రజా రంజక పాలనకు ప్రతిఒక్కరం కలిసిగట్టుగా పనిచేద్దాం. ప్రజలకు ఆదర్శంగా నిలుద్దాం.

## ఘనంగా మెగా జాబ్ మేళా

### ముఖ్య అతిధిగా హాజరైన హెూం మంత్రి అనిత

ప్రజా భూమి విశాఖపట్నం






పెందుర్తి నియోజకవర్గంలోని పి.యం.శ్రీ గవర్నమెంట్ హై స్కూల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మేగా జాబ్ మేళా ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరై యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వ కాలంలో యువతకు ఉద్యోగ అవకాశాలు లేక తీవ్రంగా ఇబ్బందులు ఎదురైనట్టు గుర్తుచేశారు. ప్రస్తుతం ఎన్డియే ప్రభుత్వం యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా జాబ్ మేళాలను నిర్వహిస్తోందని తెలిపారు.రైతుల త్యాగాల వల్లే రాష్ట్రంలో కంపెనీలు స్థాపించబడుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఐటీ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విస్తృతంగా ఉద్యోగ అవకాశాలుఏర్పడుతున్నాయని తెలిపారు. రాబోయే ఏడాది కాలంలో పది వేల ఉద్యోగాలు విశాఖలో రావచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇదే సందర్భంలో పహల్గామ్ ఘటనపై స్పందిస్తూ, ఎన్డియే ప్రభుత్వం తీవ్రంగా బాధపడిందని, భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ ద్వారా గట్టి ప్రతిస్పందన ఇస్తోందని చెప్పారు. దేశ సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.జాబ్ మేళా సందర్భంగా పదోతరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించారు. చివరగా మంత్రి అనిత "నరేంద్ర మోదీ చేస్తున్న కృషికి మద్దతుగా వందేమాతరం" నినాదాలతో తన ప్రసంగాన్ని ముగించారు.

## పెదపళ్ల,పినపళ్ళ పంచాయితీలలో శానిటేషన్ ట్రాక్టర్ ను ప్రారంభించిన కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు

ప్రజా భూమి ఆలమూరు



ఆలమూరు మండలం పెదపళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయానికి ఓ ఎన్ జీ సి ఆధ్వర్యంలో 10 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన శానిటేషన్ ట్రాక్టర్ ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మరియు జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్ ప్రారంభించారు.అలాగే పినపల్ల గ్రామ పంచాయితీకి ఏర్పాటు చేసిన శానిటేషన్ ట్రాక్టర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు.భవిష్యత్తులో మరిన్ని గ్రామాలకు ఈ సదుపాయాన్ని అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే సత్యానందరావు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి పేషెంట్ షెడ్డును ప్రారంభించిన కొత్తపేట ఎమ్మెల్యేసత్యానందరావు



ప్రజా భూమి ఆలమూరు

ఆలమూరు మండలం పెదపళ్ల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవుట్ పేషంట్ విభాగం వద్ద వెయిటింగ్ షెడ్డును కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మరియు జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్ ప్రారంభించారు.ఓ ఎన్ జీ సి నిధుల నుంచి 10 లక్షల రూపాయలు మరియు మండల పరిషత్ నిధుల నుంచి 2 లక్షల రూపాయలతో ఈ షెడ్డు నిర్మాణం చేసినట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ షెడ్డు నిర్మాణం వల్ల అవుట్ పేషంట్ వారికి ఇబ్బందులు తొలగనున్నాయని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ దుర్గమాంబ పండగ మహెూత్సవం

ప్రజాభూమి, మంత్రి పాలెం





పెందుర్తి నియోజకవర్గం, పరవాడ మండలం, మంత్రి పాలెం గ్రామంలో వెలిసిన గ్రామ దేవతగా కొలువైయున్న దుర్గమాంబ తల్లి గ్రామాన్ని కాపాడుతూ భక్తులు కోరిన కోర్కెలు తీర్చుతూ కొంగు బంగారం మై కొలువై ఉన్న దుర్గమాంబ తల్లి,మంత్రి పాలెం గ్రామ ప్రజలందరినీ చల్లగా కాపాడుతుంది అని మంత్రి పాలెం గ్రామ ప్రజలందరూ అమ్మవారిని నమ్ముతారు ఆయురారోగ్యాలతో అందర్నీ చల్లగా కాపాడమని దుర్గమాంబ తల్లిని వేడుకొని గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు అందరూ ఘనంగా అమ్మవారిని అలంకరించి దర్శించుకుని పండగ అంగరంగ వైభోగంగా జరిపించారు

## మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

- ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి
- స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక సాధికారత దిశగా అడుగేయాలి
- ఇప్పటికే విజయ పథంలో పయనిస్తున్న వారిని ఆదర్శంగా తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ఆర్థిక క్రమశిక్షణకు మారుపేరైన స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక సాధికారత దిశగా అడుగులేస్తూ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు.శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా డీఆర్డీఏ, మెప్మా ఆధ్వర్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల స్వయం సహాయక సంఘాలకు చెందిన 70 మంది మహిళలు కృష్ణా జిల్లా, సూరంపల్లిలోని అసోసియేషన్ ఆఫ్ లేడీ ఆంత్రప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (ఏఎల్ఈఏపీ) పారిశ్రామిక ఎస్టేట్‌ను సందర్శించారు. వీరిలో ఇప్పటికే యూనిట్లు ప్రారంభించి నడుపుతున్న వారితో పాటు భవిష్యత్తులో పరిశ్రమలను స్థాపించాలనుకునే మహిళలు ఉన్నారు. ఏఎల్ఈఏపీ చేయూతతో ప్రారంభమైన పారిశ్రామిక యూనిట్ల యజమానులతో మహిళలకు అవగాహన కల్పించారు. శ్రీకాంత్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ శ్యామలాంబ ఫుడ్ ప్రొడక్ట్స్, శ్రీ సహస్ర ఇండస్ట్రీస్, హెచ్‌వీ ఆగ్రో టెక్, కోనా ఫుడ్స్, గ్రామీణ, రమ్య గార్మెంట్స్ తదితర యూనిట్ల యజమానులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఒక వ్యాపారాన్ని ప్రారంభించడానికి ముందస్తు సన్నద్ధత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వనరుల సమీకరణ, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు, నైపుణ్య శిక్షణ, సాంకేతిక మద్దతు, సంప్రదాయ, అధునాతన మార్కెటింగ్ సౌకర్యాలు, ఈ-మార్కెటింగ్ తదితరాలపై స్వయం సహాయక సంఘాల మహిళలకు వివరించారు. పారిశ్రామిక యూనిట్ నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు, వాటిని ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన వ్యూహాలు తదితరాలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతతో ప్రభుత్వం ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదాన్ని ముందుకు తీసుకెళ్తోందని.. స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక ప్రగతిని సాధించేందుకు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పారిశ్రామికవేత్తగా ఎదిగి తనతో పాటు మరో పదిమందికి ఉపాధి కల్పించాలనే దృఢ సంకల్పం, ఆలోచనకు ఆశయం తోడైతే విజయవంతంగా ముందుకెళ్లొచ్చని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళలు ఇప్పటికే విజయవంతంగా పారిశ్రామిక యూనిట్లను నిర్వహిస్తున్న మహిళా పారిశ్రామికవేత్తలను స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేయాలని, జీవనోపాధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా డీఆర్డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, ఏఎల్ఈఏపీ-విజయవాడ ఛైర్‌పర్సన్ కె.కనకదుర్గ పాల్గొన్నారు.

## ఉగ్రవాద శిబిరాలపై త్రివిధ దళాల మెరుపు దాడి అమోఘం

**మావోయిస్టుల సమస్యను రాజకీయ అంశంగా గుర్తించండి**
**వెంటనే చర్చలకు పిలవండి**
**మరోసారి రాజధానికి కేంద్రం మొండి చెయ్యి**
**ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను కూటమి ప్రభుత్వం వెంటనే నెరవేర్చలి**
**సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ డిమాండ్**




ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

మే 7వ తేదీ అర్ధరాత్రి త్రివిధ దళాల ఆధ్వర్యంలో భారత సైనికులు పాక్ ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సింధూర్ నిర్వహించి సుమారు 100 మంది ఉగ్రవాదుల్ని అంతం చేయడాన్ని సిపిఐ అభినందిస్తుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పేర్కొన్నారు శుక్రవారం ఉదయం స్థానిక సిపిఐ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 22వ తేదీన 26 మంది అమాయక పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపినటువంటి హేయమైన చర్యకి దీటుగా భారత ప్రభుత్వం మిలటరీ ద్వారా ఆపరేషన్ సింధూర్ నిర్వహించడం దేశ ప్రజలందరూ కూడా హర్షిస్తున్నారని ఆమె అన్నారు ఈ ఆపరేషన్ కేవలం ఉగ్రవాద స్థావరాల మీద మాత్రమే జరిగిందని ఏ విధమైనటువంటి పాకిస్తాన్ సైనిక స్థావరాల మీద గాని పౌరుల మీద గాని జరగలేదని పేర్కొన్నారు యుద్ధం అనేది ఎప్పటికీ మంచిది కాదని యుద్ధం జరిగితే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ , అమాయక ప్రజల ప్రాణనష్టం జరుగుతుందని చరిత్రలో యుద్ధాలు జరిగిన తర్వాత ఆ దేశం కోలుకున్నట్టు ఎక్కడా లేదని ఆమె అన్నారు

ప్రపంచ చరిత్రలో రాజధాని ప్రారంభించిన తర్వాత మళ్లీ పున: ప్రారంభించడం ఎక్కడా చూడలేదని ఆ ఘనత మన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి కే ఆ ఘనత దక్కుతుందని ఆమె ఎద్దేవా చేశారు ఈ పున:ప్రారంభంలో కూడా ఐదు కోట్ల ప్రజలు టీవీలకి అతుక్కుపోయి రాజధాని కి పోలవారానికి నిధులు ప్రకటిస్తారని ఎదురు చూశారని కానీ ఒక చాక్లెట్ మాత్రమే పవన్ కళ్యాణ్ ఇచ్చి వెళ్లిపోయారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు అప్పులు ఇప్పించడం గొప్పగా చెప్పుకుంటున్నారని ఆ అప్పు మళ్లీ ప్రజలే తీర్చాలని ఆ అప్పుల భారాలని ప్రజల మీదే పడతాయని అలా కాకుండా విభజన హామీల్లో భాగంగా రాజధాని నిర్మాణానికి కేంద్రమే పూర్తి బాధ్యత వహించాలని పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని ఆమె తెలిపారు పోలవరం నిర్వాసితుల సమస్యలని పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు 40 సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరో 44000 వేల ఎకరాల అమరావతి రాజధాని నిర్మాణం కొరకు తీసుకోవడం అనేది సరైనది కాదు అని ప్రభుత్వం ఎటువంటి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికి లేదు ఇవన్నీ కూడా ప్రజల మీద భారం పడుతుందని ఆమె అన్నారు విద్యుత్తు చార్జీలు పెంపు పట్ల ప్రభుత్వము రాయితీ విధానాన్ని తీసుకురాటం లేదని చెకి ఒప్పందాన్ని రద్దు చేయడంలో అనాసతితో ఉన్నారని ఆమె దుయమెత్తారు చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో

తాస్టారాం చేస్తున్నారని నిధులు కొరత వెంటాడుతుందని చెప్తున్నారు గతంలో రాష్ట్రం అప్పులు తెలిసి అలవి కాని హామీలు ఇచ్చి ఇప్పుడు ఈ రకంగా మాట్లాడడం రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడుకి తగదని ఆమె అన్నారు ముఖ్యమంత్రి గారు ఇచ్చినటువంటి హామీల్లో భాగంగా ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇవ్వటం నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు

దండకారణ్యంలో ప్రాంతంలో జరుగుతున్నటువంటి కగార్ ఆపరేషన్ వెంటనే నిలిపివేయాలని అమాయక ఆదివాసుల మావోయిస్టుల అణచివేత పేరుతో అక్కడ ఆదివాసుల మీద జరుగుతున్నటువంటి మరణహెూమం పట్ల ఆందోళన వెల్లుబుచ్చారు మావోయిస్టు సమస్యని రాజకీయ సమస్యగా గుర్తించి పరిష్కరించాలని ప్రభుత్వం ఆ వైపుగా చర్యలు తీసుకుని తక్షణమే ఈ ఆపరేషన్ ఆపివేయాలని ఆమె అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు సహాయ కార్యదర్శి కుంద్రపు రాంబాబు, రేఖ భాస్కరరావు, కార్యవర్గ సభ్యులు వి కొండలరావు, పి లావణ్య, పి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు

## గర్భం ధరించిన మహిళలు బలమైన పోషకా ఆహారాలు తీసుకోవాలి


ప్రజా భూమి ముద్దనూరు



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శుక్రవారం వైద్యాధి కారులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ నాగార్జున్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా 32మంది గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు. వీరికి డాక్టర్ తేజ గైన కాలజిస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ పరీక్ష లు నిర్వహించడం జరిగింది. ముగ్గురు ప్రమాద కర గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి కాన్పు సమయం లో తీసుకో వలసిన జాగ్రత్త లు వివరించడం జరిగింది. ప్రతి గర్భిణీ స్త్రీ గర్భస్థ సమయం లో తీసుకొనే పోషకాలు కల్గిన ఆహారం తీసుకోవాలని, ప్రభుత్వఆసుపత్రి లోనే కాన్పు చేయించు కోవాలని, ప్రభుత్వం వారు ఇచ్చే పరి హారం పొందాలని వైద్యాధికారు లు శ్రీకాంత్ తెలిపారు. గర్భిణీ స్త్రీలకు మానవ తా స్వచ్ఛంధ సమస్థ వారు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ అధికారి ప్రసాద్ యాదవ్, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి,ఆరోగ్య పర్యవేక్ష కులు శోభకుమారి, రామారావు, వైద్య సిబ్బంది ఇందిరమ్మ, వెంకటరవణమ్మ సునీత, ఓబులేష్ ఆశా కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## పత్రికా రంగంపై దాడి ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

ప్రజాభూమి, వేంపల్లె



సాక్షి ఎడిటర్ ఆర్. ధనుంజయరెడ్డి నివాసం పై విజయవాడ నగర సెంట్రల్ పోలీసులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా ప్రవేశించి సర్చ్ చేయడాన్ని వైఎస్ఆర్ జిల్లా వేంపల్లి మీడియా జర్నలిస్టులు ఖండించారు. ఇది పత్రికా స్వేచ్ఛకు పూర్తి స్థాయి విఘాతంగా భావిస్తున్నామని, అవినీతి, అక్రమాలను వెలికితీయడంతో పాటు ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించే ప్రక్రియలో భాగస్వాములవుతున్న పత్రికారంగంపై దాడిచేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటిదని అన్నారు. ఈ మేరకు తహసిల్దార్ హరినాథ్ రెడ్డి కి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. మీడియాపై దాడులు, ఆంక్షలు, బెదిరింపులు కొనసాగే పరిస్థితిని ప్రభుత్వం తీసుకురావడం శోచనీయమన్నారు. ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభం అయిన మీడియా పరిరక్షణకు పత్రికా స్వేచ్ఛకు రక్షణ కల్పించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విన్నవించారు. తహసిల్దార్ కు వినతి పత్రం అందించిన వారిలో సీనియర్ రిపోర్టర్లు మధుసూదన్ రెడ్డి, బాల మనోహర్, గఫార్, కేశవ ప్రతాప్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, సుబ్బారెడ్డి, చిన్న దస్తగిరి రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, దివాకర్ రెడ్డి తో పాటు మరి కొంతమంది జర్నలిస్టులు ఉన్నారు.

## 3 వ రోజుకు చేరిన ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాభూమి, పెద్దాపురం



తమ సమస్యలు పరిష్కారం కోరుతూ మున్సిపల్ ఇంజనీరిం ఎస్గ వర్కర్స్ చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో ఇంజనీరింగ్ కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా తాము విధులు నిర్వహిస్తున్నా తమకు వేతనాలు పెంచడం లేదన్నారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సుంకర నాగేశ్వరరావు, కోనాల వెంకటరమణ, కోశాధికారి ఇనుమర్తి శ్రీనివాస అయ్యప్ప స్వామి, నామా సూర్యప్రకాశరావు, సుంకర సత్తిరాజు, పూల ప్రశాంత్, మహపాతిన పాపారావు, వాకాడ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసి కూలి ధర పెంచాలి

## - సిపిఐ నేత మన్నవ కృష్ణ చైతన్య.

ప్రజాభూమి ,వేలేరుపాడు



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వ్యవసాయానికి అనుసంధానం చేసి కూలి ధరలను పెంచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో శుక్రవారం మండల కౌన్సిల్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావులు మాట్లాడారు. ముందుగా పాకిస్తాన్ యుద్ధంలో వీరమరణం చెందిన జవాన్ కు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద కుటుంబాలు పనిచేస్తున్న ఉపాధి హామీ పథకం రోజు వారి కూలీ ధరలను పెంచి వారికి అండగా నిలవాలన్నారు. ఉపాధి హామీ పథకమును వ్యవసాయానికి అనుసంధానం చేసి రోజు కూలి 600 రూపాయలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అప్పుడే ఆయా కుటుంబాలకు పనికి తగిన కూలి అందుతుందని తద్వారా వారికి కుటుంబ పోషణ భారం కాకుండా ఉంటుందన్నారు.. అలాగే పెద్దవాగు ప్రాజెక్టును తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలు సమన్వయంతో వెంటనే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. వ్యవసాయ సాగు కాలం నాటికి ప్రాజెక్టు పనులు పూర్తి చేసి రైతులకు వ్యవసాయం చేయుటకు నీరు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలన్నారు. ప్రతి పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేసి తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత సమస్యలు, పోడు భూముల పట్టాలు కోసం పోరాటాలు ఉధృతం చేయాలన్నారు. జూలై 5,6,7 న చింతలపూడిలో నిర్వహించే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, మండల కార్యదర్శి బాడిశ రాము, కౌన్సిల్ సభ్యులు పిట్టా వీరయ్య, బంధం అర్జున్, మడివి కామయ్య, షేక్ గౌస్, ప్రసాద్, చిన్నమ్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో దోమల నివారణ చేపట్టాలి: ఎమ్మెల్యే బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



దోమల నివారణ ప్రతి గ్రామంలో చేపట్టాలని పోలవరం ఎమ్మెల్యే బాలరాజు అన్నారు. శుక్రవారం మ్మెల్యే చిర్రి బాలరాజు బర్రింకలపాడు గ్రామంలో జరిగేటటువంటి దోమల నివారణ(శానిటేషన్) కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ శానిటేషన్ ప్రతీ గ్రామంలో తప్పనిసరిగా జరగాలని హెల్త్ డిపార్ట్మెంట్ వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమం హెల్త్ డిపార్ట్మెంట్ పిహెచ్ సిబ్బంది పాల్గొన్నారు.

# నోవాకాలేజీ విద్యార్థులకు సర్టిఫికెట్ ఇవ్వని యాజమాన్యంపై సుమోటోగా కేసు నమోదు చేయాలి ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా కమిటీల డిమాండ్

ప్రజాభూమి, జంగారెడ్డిగూడెం




జంగారెడ్డిగూడెం పట్టణం సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె లెనిన్ అధ్యక్షత వహించగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సూర్యకిరణ్ మాట్లాడుతూ ఇటీవల ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం వేగవరం గ్రామం పరిధిలో ఉన్నటువంటి నోవా కాలేజీ విద్యార్థులు డీఎస్సీ మరియు సంబంధిత దరఖాస్తులకై సర్టిఫికెట్లు వెళ్లి అడగగా నోవా కాలేజీ యాజమాన్యం ఇష్టానుసారం ప్రవర్తించారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ ఆశ్రయించిన విద్యార్థులకు సోమవారం తమ సర్టిఫికెట్లు అందిస్తామని వాగ్దానం ఇచ్చారని విద్యార్థులు చెబుతున్నారు. అలాగే అసలు తమ సర్టిఫికెట్లు యాజమాన్యం దగ్గర ఉన్నాయా లేదా అంటూ చింతిస్తున్న విద్యార్థులను సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి తమ సర్టిఫికెట్లు తాముకు ఇప్పించాలని విద్యార్థుల పట్ల నిరంకుసత్వంగా వ్యవహరించిన నోవా కాలేజీ యాజమాన్యంపై ప్రభుత్వం సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జంగారెడ్డిగూడెం పట్టణంలో ఉన్నటువంటి విద్యాసంస్థలు కొంతమంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ఇబ్బందులు పెడుతున్నాయని వాటిపై సంబంధిత విద్య అధికారులు స్పందించి అటువంటి చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్న విద్యాసంస్థలను పర్మిషన్స్ రద్దు చేయాలని కోరారు. జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డిఓ మరియు జిల్లా కలెక్టర్ వారు స్పందించి విద్యార్థుల పట్ల కాలేజీ యాజమాన్యం ఇటువంటి విద్యార్థుల ఇబ్బందులు పడే తటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యశ్వంత్ పి పోతురాజు తదితరులు పాల్గొన్నారు.



# సారా కేసులో ఒకరు అరెస్ట్


ప్రజా భూమి, జీలుగుమిల్లి

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ మరియు అసిస్టెంట్ కమీషనర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ,డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఏలూరు వారి సంయుక్త ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం సర్కిల్ పరిధిలో గల జీలుగుమిల్లి మండలంలో కామయ్యపాలెం గ్రామము లో సారా తయారీ కి సిద్ధముగా వున్నా 200 లీటర్లు పులిసిన బెల్లపు ఉటలను ధ్వాంసం చేసి 05 లీటర్లు సారాయి ని స్వాధీనం చేసుకుని సిరిబత్తుల శ్రీనివాసరావు అనే వ్యక్తి మీద కేసు నమోదు చేసినట్టు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను బాబు చెప్పారు. ఈ దాడులో ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇన్స్పెక్టర్లు వారి సిబ్బంది పాల్గొన్నారు. జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే శ్రీను బాబు తెలియజేశారు.

# ప్రాధాన్యత క్రమంలో ప్రతి సమస్యను పరిష్కరిస్తాం.

## టిడిపి కన్వీనర్ బొరగం శ్రీనివాసులు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను ప్రాధాన్యతా క్రమంలో తప్పక పరిష్కరిస్తామని పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు..పోలవరంలో బొరగం శ్రీనివాసులు నివాసంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈ గ్రీవెన్స్ కు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పలువురు ప్రజలు హాజరై రోడ్లు, మంచినీరు, కాలనీల్లో మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై వినతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజాపాలన దిశగా కొనసాగుతుందని, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పట్ల సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని, అదేవిధంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకు వెళ్తానని అన్నారు. నియోజకవర్గం ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పనిచేస్తున్నామని అందరూ బాగుండేలా పాలన కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు అనపర్తి వెంకటనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డు కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి మునకాని రాంబాబు, పంచాయతీ ఉపసర్పంచ్ మంగిన వెంకటరమణ,పసుమర్తి భీమేశ్వరరావు,పోలవరం టౌన్ అధ్యక్షులు పోతుల శ్రీను, దుషణపూడి పోసిబాబు, సత్యనారాయణ, నారాయణరావు,యడ్ల వినోద్, మానికిలా శ్రీను, బన్ను, పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు శిక్షణ కార్యక్రమాలు

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



బుట్టాయిగూడెం మండలం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కామయ్యకుంట, రాజానగరం, చీమల వారి గూడెం, పులిరామన్నగూడెం గ్రామాల రైతులకు కామయకుంటలో తేనెటీగల పెంపకం, ఇతర సాగు పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆచార్య ఎన్జీ.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో అఖిల భారత సమన్వయ తేనెటీగలు మరియు పరాగ సంపర్కము జరుపు కీటకముల పరిశోధన పథకము ద్వారా వ్యవసాయ పరిశోధన స్థానం విజయరాయి వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమమునకు మార్టేరు పరిశోధన స్థానము శాస్త్రవేత్తలు శ్రీనివాస రావు, రమేష్, పివి రమణ రావు, మోహన్ రావు హాజరై, రైతులకు పలు రకాల పంటల సాగుచేత పద్ధతులు, సస్యరక్షణ చర్యలు, పోషక యాజమాన్యం మొదలగు కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం విజయ రాయి ప్రధాన శాస్త్రవేత్త మోహన్ రావు తేనెటీగల పెంపకము వాటి నిర్వహణ గూర్చి రైతులకు వివరించారు. తేనె పరిశ్రమలో ఉపయోగించు పరికరములు, వివిధ రుతువులలో తేనె పట్టుల యాజమాన్యం,వలస పోవుట,తేనె పట్టులు పారిపోవుట, తేనె పట్టుల విభజన, తేనె పట్టులను కలుపుకొనుట, కూలీ ఈగలు, గుడ్లు పెట్టే తేనె పెట్టెల యాజమాన్యం, తేనె పట్టులో దాణా యాజమాన్యం, తేనె పట్టుల రాణి ఈగలు పెంపకము, అదే విధంగా తేనెటీగలకు పుప్పొడిని, మకరందమును ఇచ్చు చెట్లు, మొక్కల గురించి వివరించారు. తేనెటీగలకు సోకు ఫ్లిర్టింగ్ మరియు శత్రువుల గూర్చి రైతులకు సంక్షిప్తంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు పి జి. బుజ్జి బాబు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకమునకు సంబంధించి రైతుల నమోదు కార్యక్రమం జరుగుతుందని, తప్పనిసరిగా సొంత భూమి కలిగిన రైతులు నమోదు చేయించు కోవలసినదిగా తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ ద్వారా రైతుల పొలాలలో మట్టి నమూనాల సేకరణ జరుగుతుందని, రైతులు ఈ కార్యక్రమ మునకు సహకరించి ప్రతి రైతు యొక్క పొలములో మట్టి నమూనాలు సేకరించుటకు సహకరించ వలసినదిగా సూచించారు. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారి డి. ముత్యాలరావు , గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రైతు సోదరులు మొట్టం రమణ, మొట్టుం గంగరాజు, కురసం పోశీరావు, తదితర రైతులు హాజరయ్యారు.

# ధనుంజరెడ్డి ఇంటిపై శోధాలు పత్రికా స్వేఛ్ఛను హరించటమే అవుతుంది

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజరెడ్డి ఇంటిపై శోధాలు చేయటం ప్రత్రికా స్వేఛ్ఛను హరించటమే అవుతుందనీ, దీనిని తీవ్రంగ ఖండిస్తున్నామనీ, మండల పాత్రికేయులు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యలయంలో స్థానిక పాత్రికేయులు ఎడిటర్ ధనుంజరెడ్డి ఇంటిపై శోధాలు చేయటం పై తహసిల్దార్ కార్యాలయ సూపర్టెంట్ రామయ్యకు సమస్యలతోకూడిన వినతి పత్రాన్ని శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ పత్రికా స్వేఛ్ఛకు విఘాతం కలిగించేలా పోలీసు వర్గాల వ్యవహార శైలి ఉందని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పత్రికా సోదరులు ఎలిపే రమేష్. (సాక్షి) ఎక్కెల. నాగేంద్ర బాబు.'' (మీవార్త) ధన్నాన ంావ రాంావ్ర (ఆంధ్రపత్రిక) కప్పల . కృపారావు (ఉదయం) గోలి. వికాష్(సాగరశద్దం), వంంతాా్యల. సాయిబాబు. (పెన్ పవర్) కోట్ల, నరేష్(పెన్నాట్), యడ్ల. రాజు. (ప్రజాపవర్)తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ ఆర్ గ్రామసభల్లో వస్తున్న ప్రజా సమస్యల పై చర్చించిన టీడీపీ నాయకులు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



స్థానిక రేఖపల్లి వద్ద గల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆపార్టీ ముఖ్య నాయకులు అత్యవసర సమావేశంలో రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశానుసారం, ఆర్ అండ్ ఆర్ గ్రామసభల్లో ప్రజలు నుంచి వస్తున్న సమస్యపై నాయకులు చర్చించారు. పోలవరం నిర్వాసిత సమస్యలను కూటమి ప్రభుత్వం చేస్తున్న పనితీరు పట్ల అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే కు సమస్యలపై చారవాణి ద్వారా వివరించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్ తో, ఆర్ అండ్ ఆర్ ఆఫీసర్ తో, ఐటిడిపిఓ తో చర్చించి సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని అని ఆమె మండల కమిటీకి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాళ్ల రంగారెడ్డి, ఎం రామారావు, రాష్ట్ర తెలుగు యూత్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బొర్రా నరేష్కుమార్, మాజీ అధ్యక్షులు జంగాల మల్లికార్జునరావు, బొర్రా నరసింహారావు, బీరకా సూర్య ప్రకాష్ రావు, ముత్యాల చంద్రశేఖర్, బొర్రా ఆది, ఎం శంకర్రావు, సత్యనారాయణ, వెంకన్న, ముత్యాలరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావసరాలు తీర్చడమే మా కర్తవ్యం

## - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

### - దానవాయిపేట గాంధీ పార్కులో ఆర్వో ప్లాంట్ ప్రారంభం

ప్రజాభూమి, రాజమహేంద్రవరం :




ప్రజావసరాలు తీర్చడమే తమ కర్తవ్యమని, దానిలో భాగంగానే ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక దానవాయిపేటలోని గాంధీ పార్కులో రూ. 4 లక్షలతో భవానీ ఛారిటబుల్ ట్రస్టు – పరమేసు బయోటెక్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వేసవికాలం నేపధ్యంలో ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరగుతోందన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి పుట్టిన రోజు సందర్భంగా ఆర్టీసీ కాంప్లెక్స్, ప్రభుత్వాసుపత్రిలో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం దానవాయిపేట గాంధీ పార్కులో ఆర్వో ప్లాంటు ప్రారంభించుకోవడం జరిగిందని, త్వరలోనే మరో రెండు ముఖ్య ప్రాంతాల్లో ఆర్వో ప్లాంట్లు ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. ఒక్కో ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేసేందుకు రూ. 4 లక్షలు ఖర్చవుతోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు. అనంతరం గాంధీ పార్కునకు వచ్చిన ప్రజలు, పార్కు అభివృద్ధి కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. పార్కులో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్కులో పురుషులు, మహిళలకు వేరు వేరుగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, వాకింగ్ ట్రాక్ సరి చేయాలని ఇంకా అవసరమైన చర్యలు చేపట్టాలని నగర పాలక సంస్థ అధికారులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. ప్రజా సంక్షేమం కోసం తమ కూటమి ప్రభుత్వం తీసుకోవాల్సిన అన్ని చర్యలు చేపడుతోందన్నారు. అనంతరం అందరితో కలిసి పార్కులో పర్యటించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నగర పాలక సంస్థ అధికారులు ఆయన వెంట ఉన్నారు.

# ఆర్‌సిఎతో మారనున్న నగరం ముఖచిత్రం

ప్రజాభూమి, రాజమహేంద్రవరం



రివర్ సిటీస్ అలయెన్స్(ఆర్‌సిఎ) కార్యక్రమంతో రాజమహేంద్రవరం ముఖచిత్రమే మారిపోనుందని కమిషనర్ కేతన్‌గార్గ్ తెలిపారు. కమిషనర్ సూచనల మేరకు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ (ఎన్ఐయుఎ) బృందం గురువారం నగరంలో పర్యటించింది. రివర్ సిటీస్ అలయెన్స్ అనేది నదీతీరంలో ఉన్న నగరాలను అభివృద్ధి చేసే ఓ బహత్తర కార్యక్రమమని కమిషనర్ తెలిపారు. దీనిని నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా, ఎన్ఐయుఎ సంయుక్తంగా నిర్వహిస్తుందన్నారు. 2021 నవంబర్ 25న అప్పటి కేంద్ర జల శక్తి మంత్రి చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభమైంద న్నారు. ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు 146 నగరాలు సభ్యత్వ నగరాలుగా ఉన్నాయన్నారు. ఈ నగరాల అభివృద్ధికి ఎన్ఎంసిజి, ఎన్ఐయుఎ సంయుక్తంగా అర్బన్ రివర్ మేనేజ్ మెంట్ ప్లాన్‌కు రూపకల్పన చేశాయన్నారు. నగరాల్లోని నదీ పర్యా వరణాన్ని తగిన రీతిలో స్థిరంగా నిర్వహిం చేందుకు కావాల్సిన సమగ్ర వ్యూహాలను యుఆర్ఎంపి అందజేస్తుందన్నారు. ఇప్పటికే కాన్పూర్, అయోధ్య, బరేలీ, మోరదాబాద్, ఛత్రపతి సమ్భాజీ నగర్ వంటి నగరాలు ఎన్ఎంసిజి, ఎన్ఐయుఎ సాంకేతిక సాయంతో యుఆర్ఎంపి ఫ్రేమ్ వర్క్‌ను విజయ వంతంగా అమలు పరుస్తున్నాయన్నారు. నగర పాలక, రెవెన్యూ, అటవీ, టూరిజం, రుడా, పిహెచ్ఇడి అధికారులతో కలిసి రెండు రోజుల పాటు ఈ బృందం నగరంలో పర్యటిస్తుందన్నారు. 15కి పైగా నదీ సంబంధిత ముఖ్య ప్రాంతాలను పరిశీలించినట్లు తెలిపారు. అనంతరం అన్ని శాఖల అధికారులతో కలిపి మల్టీ %-% స్టేక్ హోల్డర్ల సమావేశం కూడా నిర్వహించుకున్నట్లు కమిషనర్ వెల్లడించారు. నదీ పర్యావరణాన్ని అభివృద్ధి పరిచేందుకు రాజమహేంద్రవరం ఎంతో అనువైనదిగా ఈ బృందం గుర్తించిందన్నారు. రానున్న రోజుల్లో అర్బన్ రివర్ మేనేజ్ మెంట్ ప్లాన్ ద్వారా రాజమహేంద్ర వరం మరింత సుందరంగా, ఆదర్శ నగరంగా మారుతుందనడంలో సందేహం లేదన్నారు.

## ఒక ప్రైవేటు కళాశాల లో మహిళ వార్డెన్ అనుమానాస్పద స్థితిలో మృతి

ప్రజాభూమి గండేపల్లి



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కళాశాల మహిళా వార్డెన్ నాగమల్లిక మృతి. తల్లిదండ్రులు రమణ, దేవుడమ్మ తెలిపిన వివరాల ప్రకారం ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలం మెరక చామవరం గ్రామానికి చెందిన నిందుకుండల నాగ మల్లిక (23) కళాశాలలో హాస్టల్ వార్డెన్ గా పనిచేస్తుందన్నారు. రమణకు దేవుడమ్మకు ముగ్గురు కుమార్తెలు.హౌసింగ్ లోన్ తీసుకుని ఇద్దరమ్మాయిలకు పెళ్లి చేశామన్నారు. ఆ లోన్ బాకీ తీర్చేందుకు మూడవ అమ్మాయి నాగమల్లికను సంవత్సరం క్రితం కాలేజీకి తీసుకొచ్చి హాస్టల్ వార్డెన్ గా జాయిన్ చేయడం జరిగింది అన్నారు. రాత్రి 10 గంటలకు వరకు నేను నా చిన్నమ్మాయి ఫోన్లో మాట్లాడింది అన్నారు. తెల్లవారు జామున రెండు గంటలకు మీ అమ్మాయి మృతి చెందింది అని ఫోన్లో తెలియజేశారన్నారు.ఎవరికీ ఏ విషయం తెలియజేయకుండా కళాశాల నుండి ఆసుపత్రికి తీసుకురావడమేమిటనీ పెద్దాపురం ఆసుపత్రి వద్ద బంధువులు ఆందోళన చేపట్టారు. బంధువులు కాలేజీ సిబ్బందిని నిలదీయగా వారు ఏమి చెప్పకుండా మౌనం పాటించారన్నారు. మా అమ్మాయి ఏ కారణం వల్ల చనిపోయిందో కాలేజీ యాజమాన్యం మాకు సమాధానం చెప్పాలన్నారు. కాలేజీ కి సంబంధించిన వారు పొంతన లేని మాటలు మాట్లాడుతున్నారని ముందు తన కుమార్తె గదికి వాచ్మెన్ రెండు గంటల సమయంలో తలుపు కొట్టాడని ఎంతకీ తీయకపోవడంతో అనుమానం వచ్చి చూసేసరికి ప్యానకు ఉరి వేసుకుని ఉందని, అది కాకుండా ఒక మేడం వచ్చి చూసిందని చూసేసరికి ఉరి వేసుకుని వేలాడుతుందని పొంతనలేని మాటలు మాట్లాడుతున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు . రెండు గంటల సమయంలో వాచ్మెన్ కుమార్తె ఉన్న తలుపు కొట్టడం ఏంటి అని ఆరోపిస్తున్నారు.తన కుమార్తెకు ఏం జరిగిందని లోతుగా దర్యాప్తు చేసి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## మహిళా సాధికారిత సాధనలో భాగమే కుట్టు శిక్షణా కేంద్రాల ఏర్పాటు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల





ప్రజా భూమి శంఖవరం

మండల కేంద్రమైన శంఖవరం గ్రామంలో బిసి కార్పొరేషన్ మరియు ఈడబ్ల్యూఎస్ వారి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణా తరగతులను ప్రారంభించిన గౌరవ శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సాధికారత సాధనలో భాగంగా వారికి ఈ కుట్టు మిషన్ శిక్షణా తరగతులను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందనీ, మహిళలు క్రమం తప్పకుండా ఈ శిక్షణా తరగతులకు హాజరై, విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకుంటారని ఆశిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాతోపాటు పాల్గొన్న ఎన్డీఏ కూటమి శ్రేణులు, అధికారులు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

## రోడ్డు భద్రత పాటించండి క్షేమంగా ఇంటికి చేరండి

### రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్.

ప్రజా భూమి ఆలమూరు



ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు నియమాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రమాదాల నివారణకు భద్రత నియమావళి తప్పనిసరిగా పాటించాలని రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ పేర్కొన్నారు. ఆలమూరు మండలం జొన్నాడ జాతీయ రహదారి, కాకినాడ వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డుపై ఆలమూరు ఎస్సై ఎం అశోక్ తో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ముగ్గురు ద్విచక్ర వాహనదారులను, ఒక ట్రాక్టర్ డ్రైవరు, మరొక లారీ డ్రైవర్ల పై కేసులు నమోదు చేసినట్లు సీఐ విద్యాసాగర్ వెల్లడించారు. బస్సులో వెళ్లే ప్రయాణికులు బాణాసంచా, మద్యం బాటిల్స్ వంటివి తీసుకుని వెళ్లరాదని సూచించారు. అలాగే వాహనాలకు సరైన పత్రాలు లేని వాహనదారులకు రూ. 15 వేలు అపరాధ రుసుము విధించారు. అలాగే రోడ్డుపై వెళ్లే వాహనదారులకు రోడ్డు భద్రత నియమావళి పై అవగాహన కల్పించారు. రోడ్డు మధ్యలో వాహనాలను ఆపి ప్రయాణికులను ఎక్కించడం, దింపడం వంటివి చేయరాదని, ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో గంటలకొద్ది వాహనాలను ఆపరాదని, ఆటోలపై పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదని తెలిపారు. ముఖ్యంగా అతివేగంతో వాహనాలను నడపరాదని సూచించారు. అలాగే ప్రతి వాహనానికి సంబంధించిన పత్రాలు వాహనంతోనే ఉంచుకోవాలని అన్నారు. ఈ తనిఖీల్లో హైవే పోలీస్ పెట్రోలింగ్ అధికారులు పాల్గొన్నారు.



## రావులపాలెం లో ప్రజాదర్బార్ లో వినతులు స్వీకరించిన కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు

ప్రజా భూమి రావులపాలెం



ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రజాదర్బార్ ను రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల వద్ద నుండి అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించారు. నేటి ప్రజాదర్బార్ కార్యక్రమంలో 230 అర్జీలు ప్రజల వద్ద నుండి స్వీకరించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా వినతులు,సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునే విధంగా సంబంధిత శాఖల అధికారులకు అర్జీలను అందజేస్తున్నట్లు చెప్పారు. రావులపాలెం కు చెందిన ఒక మహిళ సమస్యను ఎమ్మెల్యే సత్యానందరావు కు విన్నవించుకోగా హుటాహుటిన పంచాయితీ కార్యదర్శిని పిలిపించి తక్షణమే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజాదర్బార్ లో ప్రజలు ఇచ్చిన అర్జీలకు పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.



## ప్రసాద్ బ్యూటిఫుల్ ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ ప్రాక్టీస్ పుస్తకావిష్కారణ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో రైల్వే ఫ్లైఓవర్ పక్కన ఉన్న నూతన ఆశ్రమంలోపిఠాపురం విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం లోనిర్వహిస్తున్న తాత్విక బాల వికాస్ వేసవి శిక్షణ తరగతులలో జిల్లాలో సీసీఆర్టీ ప్రసాద్ కాలిగ్రఫీ ప్రసాద్ గా పేరుగాంచిన శ్రీ కె వి ఎస్ ఎస్ ప్రసాద్ చే స్వ దస్తూరితో వ్రాయబడిన ప్రసాద్ బ్యూటిఫుల్ ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ ప్రాక్టీస్ పుస్తకాన్ని సద్గురువర్యులు డాక్టర్ ఉమర్ ఆలీషా ఆవిష్కరించియున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాస్టారు చేస్తున్న సేవలు గురించి మరియు ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ లో గడించిన ఖ్యాతి గురించి సద్గురువర్యులు తెలియజేశారు అదేవిధంగా తాత్విక బాలవికాస నందు చిన్నారులకు పలు అంశాలపై విజ్ఞానాన్ని కలిగిస్తూ తన సేవలను అందిస్తున్నారని తెలియజేశారు . ప్రసాద్ మాస్టారు వద్ద హ్యాండ్ రైటింగ్ స్కిల్స్ నేర్చుకుని విద్యావంతులుగా అభివృద్ధి చెందాలని తెలియజేశారు. ప్రసాద్ మాస్టారు మాట్లాడుతూ 9 గీతలు ప్రాక్టీస్ చేస్తే అక్షరాలు ఏర్పడతాయని తరువాత కలిపే విధానం తెలుసుకుంటే పదాలు ఏర్పడతాయని పదాలు వాక్యాలుగా మారతాయని తెలియజేశారు. భారత దేశవ్యాప్తంగా తన హ్యాండ్ రైటింగ్ ఉందని ఆ అవకాశం సీసీఆర్టీ కల్పించిందని తెలియజేసారు చేశారు , వయసుతో నిమిత్తం లేకుండా ఎవరైనా హ్యాండ్ రైటింగ్ ని మార్చుకోగలమని ఈ ప్రాక్టీస్ వల్ల బ్యూటిఫుల్ ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ రాయగలుగుతారని తెలియజేశారు. పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని శ్రీ తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నానని ప్రసాద్ మాస్టారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవి వి సత్యనారాయణ , ఏంటి వి వర్మ ,.తటవర్తి సుబ్బారావు, ఎం సత్యనారాయణ,డాక్టర్ మల్లి జనార్ధన్, మ్యాజిక్ రమణ మూర్తి, నాగేశ్వరావు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల బాలికలు తాత్త్విక బాల వికాస వేసవి శిక్షణ శిబిరంముగింపు

### కార్యక్రమములో డాక్టర్ ఉమర్ ఆలీషా

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం పట్నం రైల్వే ఫ్లైఓవర్ పక్కన ఉన్న కొత్త ఆశ్రమ ంలో పిఠాపురంశ్రీ విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం పిఠాపురం, ప్రధాన ఆశ్రమంలోని మొహియద్దీన్ బాద్షా మెమోరియల్ సభా మందిరంలో బాల, బాలికల తాత్త్విక బాల వికాస్ వేసవి శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది. సద్గురువర్యులు డాక్టర్ ఉమర్ ఆలీ షావారు అధ్యక్షులుగా పాల్గొన్న ఈ కార్యక్రమానికి పూర్ణ కుంభంతో శిబిరంలో పాల్గొన్న 145 మంది విద్యార్థులు, వారి తల్లితండ్రులు, పిల్లలకు తర్ఫీదు ఇచ్చిన ఉపాధ్యాయులు మెంటార్స్ సద్గురువర్యులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బాల,బాలికలు తాము పాల్గొన్న ఈ వేసవి శిబిరంలో నేర్చుకున్న విషయాలు, అనుభవాలను సద్గురువర్యులతో పంచుకున్నారు. తల్లితండ్రులు కూడా ఈ కార్యక్రమం ద్వారా పిల్లలు పొందిన విజ్ఞానాన్ని, తాత్విక చింతనను, క్రమ శిక్షణను, నైపుణ్యాలను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎనభై ఆదివారాల పాటు ఆన్లైన్లో తాత్విక బాలవికాస్ కార్యక్రమాల్లో పాల్గొన్న 42 మంది బాల,బాలికలకు "బాల తాత్విక్" పట్టాను ప్రత్యేక స్నాతకోత్సవం నిర్వహించడం ద్వారా బహూకరించారు.మెంటార్స్ కి కూడా ప్రశంసా పత్రాలు బహూకరిం చారు. తదనంతరం బాల, బాలికలతో సద్గురువర్యులు ఇష్టాగోష్టి నిర్వహించి, పిల్లలు అడిగిన అనేక తాత్విక సందేహాలకు సమాధానాలు చెప్పారు. సద్గురువర్యులు వారి అనుగ్రహ భాషణంలో ఈ కార్యక్రమం పిల్లలకు ఒక మంచి భవిష్యత్ జీవితము ప్రసాదించి, అద్భుతమైన, ఆదర్శవంతమైన జీవనానికి సోపానం అవుతుందని అభివర్ణించారు.కార్యక్రమం ప్రధాన నిర్వాహకులు శ్రీ ఎ.వి.వి.సత్యనారాయణ వేసవి శిబిరంలో నిర్వహించబడిన కార్యక్రమాల నివేదికను సమర్పించారు. అవధాని యర్రంశెట్టి ఉమా మహేశ్వర రావు ఈ ముగింపు కార్యక్రమానికి వ్యాఖ్యాన కర్తగా వ్యవహరించగా, ఉపాధ్యాయుడు బళ్ల సుబ్బారావు వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో మెంటార్స్ అరుణ కుమారి, వెంకట లక్ష్మీ, జయలక్ష్మి, స్వాతిలను సద్గురువర్యులు సత్కరించారు. వేసవి శిబిరంలో ప్రతిరోజూ వివిధ నైపుణ్యాలు నేర్పించిన సర్వశ్రీ కె.వి.ఎస్.ఎస్ ప్రసాద్, వి.జనార్ధనం, అడపా లక్ష్మి, తటవర్తి సుబ్బారావు, సి.హెచ్ నరసింహారావు, యామిని ప్రసాద్, డి.రఘుబాబులను సద్గురువర్యులు సత్కరించారు.

## శంఖవరంలో ప్రజాధర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా

ప్రజా భూమి శంకవరం



శంఖవరం మండలం కేంద్ర మైన శంఖవరం లో ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ప్రజా దర్బార్ ని శుక్రవారం నిర్వహించి, ప్రజల నుండి గ్రీవెన్స్ సంబంధించిన అర్జీలు స్వీకరించారు.గ్రీవెన్స్ లో ప్రజలు వారి వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పెన్షన్లు, రేషన్ కార్డులు, సౌకర్యాలు మౌలిక సదుపాయాల అయిన రోడ్లు, నీరు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా ఇచ్చారు.వారి నుండి సేకరించిన ఫిర్యాదులను స్వీకరించిన ఎమ్మెల్యే సత్య ప్రభ సంబంధిత అధికారు లను పిలిచి వారితో ఆ సమస్యల గురించి మాట్లాడి, తక్షణమే వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అధికారులు అందరూ ఫిర్యాదుల పట్ల జవాబు దారీతనంగా బాధ్యత ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యల ఎన్డీఏ కూటమి శ్రేణులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## గౌతమీ సూపర్ బజార్ స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం

**నాడు అవినీతి ఆరోపణలు చేసి, నేడు ఎందుకు నిర్మాణం ఆపడం లేదు**

**51 ఎంక్వైరీలో ఉన్నపుడు హైకోర్టులో కౌంటర్ ఎందుకు ఫైల్ చేయించడం లేదు**

**ఇదే నీ సొంత స్థలం అయితే ఇలాగే వదిలేస్తావా**

**ఎమ్మెల్యేని కూడా పార్టీ చేస్తూ హైకోర్టులో ఇంప్లీడ్ అవుతాం**

**యథేచ్ఛగా ఇసుక డ్రెడ్జింగ్ వలన మత్స్య సంపదకు, బ్రిడ్జికి ప్రమాదం**

**దీనిపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ కింద కేసు వేస్తా**

**ఆవ భూములు, దేవీచౌక్, పుష్కర్ ఘాట్ లపై, 25శాతం కమిషన్ లపై ఎలాంటి విచారణకైనా రెడీ**

**ఎమ్మెల్యే దురాగతాలను మాత్రం వదిలిపెట్టేది లేదు**

**మాజీ ఎంపీ భరత్ రామ్**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాజమహేంద్రవరం లోని గౌతమీ సూపర్ బజార్ స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న మూడు ఫ్లోర్ ల నిర్మాణం, ఆపకుండా ప్రస్తుత ఎమ్మెల్యే అనుసరిస్తున్న తీరుని వదిలే ప్రసక్తే లేదని మాజీ ఎంపీ, వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ స్పష్టం చేసారు. ఎమ్మెల్యేను పార్టీగా చేసి హైకోర్టులో ఇంప్లీడ్ అవుతామని ఆయన ప్రకటించారు. ఈమేరకు అయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, వైసిపి అధికారంలో ఉండగా అభివృద్ధి , సంక్షేమం రెండుకళ్లుగా భావించి పనిచేస్తే, ఎంపీగా ఉన్న నాపై ఇష్టం వచ్చినట్లు అవినీతి ఆరోపణలు గుప్పించారని, అందులో సూపర్ బజార్ స్థలం లీజు విషయంలో ఐదు కోట్ల రూపాయలు ముడుపులు ఇచ్చినట్లు ఆరోపణ చేసారని ఆయన గుర్తుచేసారు. అప్పుడు అవినీతి ఆరోపణలు చేసిన ప్రస్తుత ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఇప్పుడు నిర్మాణం ఎందుకు ఆపడం లేదని భరత్ నిలదీసారు. వాటిని నిరూపించి వాస్తవాలు ఏమిటో తేల్చాలని సవాల్ చేసినా స్పందించకుండా ఏదేదో మాట్లాడ్డం సరికాదని ఆయన పేర్కొన్నారు. ఐదు కోట్ల రూపాయలు నాకు ముడుపులు ఇచ్చినట్లు అప్పట్లో ఆరోపించి, కరపత్రాలు వేసి, నానా అల్లరి చేసి, ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉండి కూడా నిర్మాణం ఆపడం లేదంటే, మరి ఆ ముడుపులు ఎవరికి దక్కినట్లని భరత్ ప్రశ్నించారు.

అసలు అక్కడ నిర్మాణమే పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా ఉందని భరత్ ప్రస్తావించారు. గౌతమీ సూపర్ బజార్ స్థలంలో శ్వాశత ప్రాతిపదికన నిర్మాణం చేయకూడదన్న నిబంధనను ఉల్లఘించారని, ప్లాన్ అప్రూవల్ కోసం సూపర్ బజార్ పక్షాన మున్సిపాల్టీకి దరఖాస్తు చేయాల్సి ఉండగా, కాంట్రాక్టర్ నేరుగా దరఖాస్తు చేసారని, నాలుగు పక్కల కలిపి పది అడుగులు స్థలం వదిలి నిర్మాణం చేయాల్సి ఉండగా,అది జరగడం లేదని ఆయన పేర్కొన్నారు. ఇన్ని రకాలుగా నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణం సాగిస్తుంటే, ఎమ్మెల్యే ఏం చేస్తున్నట్టు అని ఆయన నిలదీశారు. నగర నడిబొడ్డులో విలువైన స్థలం అన్యాక్రాంతం అయిందని ఇదే ఎమ్మెల్యే గతంలో గగ్గోలుపెట్టి, ఇప్పుడు నిలుపుదల చేయకుండా కాంట్రాక్టర్ హైకోర్టుకి వెళ్ళారని చెప్పి తప్పించుకుంటే ఎలాగని ఆయన ప్రశ్నించారు. 51ఎంక్వైరీలో ఉన్నపుడు గవర్నమెంట్ ప్లీడర్ ద్వారా హైకోర్టులో కౌంటర్ ఫైల్ చేసి, నిర్మాణం ఆపించే చర్యలు ఎందుకు చేపట్టడం లేదో చెప్పాలని భరత్ డిమాండ్ చేసారు. ప్రభుత్వంలో ఉండికూడా ఎందుకు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఇదే నీ సొంత స్థలం అయితే ఇలాగే వదిలేస్తావా అని పేర్కొన్నారు. ఈ విషయంలో తామే ఇంప్లీడ్ అవుతామని, ఎమ్మెల్యేని పార్టీ చేస్తామని ఆయన ప్రకటించారు. అలాగే ఆవ భూములపై సి ఐ డి ఎంక్వైరీ కాదు, సిబిఐ ఎంక్వైరీ వేయించుకో, అంతేకాదు, దేవీచౌక్, పుష్కర్ ఘాట్ లో టైల్స్ విషయంలో కూడా విజిలెన్స్ ఎంక్వైరీ యే కాదు, సిబిఐ, ఈడీ ఎలాంటి ఎంక్వైరీ అయినా వేయించుకో, 25శాతం కమిషన్ తీసుకున్నట్టు చేసిన ఆరోపణపై కూడా ఎదుర్కోడానికి ఎలాంటి విచారణకైనా రెడీయే అని భరత్ ఆ ప్రకటనలో సవాల్ చేసారు. ఆరోపించడం కాదు నిరూపించే దమ్ము కూడా ఉండాలి అని ఆయన పేర్కొన్నారు.

నువ్వే దగ్గరుండి ఇసుక యథేచ్ఛగా డ్రెడ్జింగ్ చేస్తున్నావ్, దీని వలన మత్స్య సంపద అంతరించి పోయే ప్రమాదం పొంచివుందని భరత్ పేర్కొన్నారు. దీనిపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కి వెళ్తానని, పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ కింద కేసు వేస్తానని ఆయన ప్రకటించారు. ఇలా డ్రెడ్జింగ్ చేయడం వలన బ్రిడ్జికి కూడా ప్రమాదం పొంచి ఉందని అందరూ చెబుతున్నా ఆపకపోవడం శోచనీయమని తెలిపారు. ఇక గోదావరి నీరు కలుషిత మవుతోందని, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తే, నాపై సెక్షన్ బి ఎన్ ఎస్ 299 కింద నాపై కేసు పెట్టించావు కదా మరి చర్యలు ఎక్కడ , అందుకే ఈ అన్ని విషయాలపై నీ సంగతి కూడా తేలుస్తా ' అని ఎమ్మెల్యే వాసును ఉద్దేశించి భరత్ ఆ ప్రకటనలో వ్యాఖ్యానించారు. నీ దురాగతాలను ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టబోమని ఆయన స్పష్టంచేసారు.

## తెదేపా గ్రీవెన్స్ లో పలు వినతులు

ప్రజా భూమి, సామర్లకోట,

సామర్లకోట పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా వినతి స్వీకరణ (గ్రీవెన్స్) కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు అడబాల కుమారస్వామి, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు వారి సమస్యలపై వినతులు అందించగా వాటిని నమోదు చేశారు. వీటి పరిస్కారానికి స్థానిక ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప ద్వారా ఆయా శాఖల అధికారులకు పంపించి సమస్యల పరిస్కారానికి కృషి చెయ్యనున్నట్టు వారు చెప్పారు.ఈ కార్యక్రమం లో నాయకులు నూనె రామారావు, బలుసు వాసు, బొందల రామలక్ష్మి, గుడాల శంకర్, వల్లూరి గాంధీ, బాడితమాని త్రిమూర్తులు, మల్లిరెడ్డి ప్రసాద్, వెంకట్, జలదని సుబ్రహ్మణ్యం, కాళ్ళ రవీంద్ర, మెండం సరయ్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కోనసీమ జిల్లా యస్ యానంలో మాక్ డ్రిల్

ప్రజాభూమి అమలాపురం



ఆపరేషన్ సింధూర్ , భారత్ పాక్ ఉద్రిక్తతల నేపథ్యం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్ .యానాం లో పోలీసు, రెవెన్యూ , మెరైన్ మరియు వేదాంత కంపెనీ అధికారులు శుక్రవారం మాక్ డ్రిల్ నిర్వహించారు.ప్రజల యొక్క భద్రతా పై అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాల ప్రకారం సంఘ విద్రోహ చర్యలను అడ్డుకోవడం, శాంతిభద్రతలు కాపాడటం, ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొం దించడం ఈ డ్రిల్ యొక్క ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు.అగ్ని ప్రమాదాలు పేలుళు అనుమానాస్పద వస్తువులు కనిపించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలుపైఅవగాహన కల్పించారు.సైరన్ మోగినప్పుడు ఎలా స్పందించాలి అనే విషయాలపై ప్రజలకు ప్రయోగాత్మకంగాకల్పించారు అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు, ఇతర శాఖల సమన్వయంతో చేపట్టే చర్యలను వివరించారు.ప్రజలు భయపడకుండా అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానాస్పదంగా ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ మాక్ డ్రిల్ లో అమలాపురం రూరల్ సి.ఐడి ప్రశాంతకుమార్ ఓడలరేవు మెరైన్ సి.ఐ ఉప్పలగుప్తం ఎస్సై సిహెచ్చ్‌రాజేష్ వి.దివాకర్ వేదాంత కంపెనీ అధికారులు పాల్గొన్నారు.

## ఎపిఎస్ఆర్టీసీ 10వ బ్యాచ్ హెవీ డ్రైవింగ్ ట్రైనీలకు సర్టిఫికెట్ల బహూకరణ

ప్రజాభూమి అమలాపురం




అంబేద్కర్ కోనసీమ జిల్లాఅమలాపురం ఎపిఎస్ఆర్టీసీ డిపోలో నిర్వహించుచున్న హెవీ డ్రైవింగ్ స్కూల్ నందు 32రోజులు శిక్షణ పూర్తిచేసుకున్న 16మంది 10వ బ్యాచ్ అభ్యర్థులకు శుక్రవారం జిల్లా రవాణా శాఖ అధికారి డి.శ్రీనివాసరావు సర్టిఫికెట్లు అందజేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ భద్రత తో కూడిన డ్రైవింగు సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. డిపిటి ఒ ఎస్టీపీ రాఘవ కుమార్ మాట్లాడుతూ శిక్షణ నిమిత్తం ఆర్.టీ.సి. శిక్షణా కళాశాలను ఎంపిక చేసుకున్నందుకు అభినందనలు తెలియజేశారు. అమలాపురం డిపో మేనేజర్ సి. హెచ్.ఎస్.ఎన్.మూర్తి ఆర్టీసీ శిక్షణ కళాశాల నందు డ్రైవర్లకు ప్రాక్టికల్ శిక్షణతో పాటు మెయింటెనెన్స్ విషయమై అవగాహన కల్పించడం జరుగుతుంది అని త్వరలో జూన్ నెల రెండవ వారంలో 11వ బ్యాచ్ శిక్షణ తరగతి ప్రారంభమౌతున్నదని, ఆసక్తి గల అభ్యర్థులు యం డి రజాక్ డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్ ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి ఆర్ ఎల్.దేవి అసిస్టెంట్ ఇంజనీర్(మెకానికల్), ప్రతిమా కుమారి అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్) రామరావు సెక్యూరిటీ యస్.ఐ వరహాలబాబు ఒ.పి.ఆర్.యస్ సూపర్వైజర్, పాల్గొన్నారు.

## స్ఫూర్తిదాయాకంగా మోడరన్ పాలీసెట్ అవార్డుల ప్రధానం

ప్రజాభూమి,రామచంద్రపురం



గత నెల ఏప్రిల్ 28 న మోడరన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన మోడరన్ మోడల్ పాలీసెట్ కి విశేష స్పందన వచ్చింది. ఈ నేపథ్యంలో మోడరన్ పాలీసెట్ లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు శుక్రవారం మోడరన్ విద్యాసంస్థల ఆవరణలో జరిగిన అభినందన కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్ పర్సన్ జి. శ్రీదేవి శ్రీధర్ నగదు పురస్కారం, షీల్డ్, అందజేసి ఆత్మీయంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ మాట్లాడుతూ గత 47 విద్యాసంవత్సరాలుగా మోడరన్ అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు గ్రామీణ ప్రాంత విద్యార్థులను విజేతలుగా తీర్చిదిద్దుతూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని ఈసంధర్భంగా కొనియాడారు. అనంతరం మోడరన్ అధినేత జి. వి రావు మాట్లాడుతూ అకాడమిక్ స్టడీస్ తో పాటు విద్యార్థులకు పోటీ పరీక్షల పట్ల అవగాహన కలిగించేలా మోడరన్ కాంపిటీటివ్ సెల్ నిర్వహిస్తున్నమన్నారు. కార్యక్రమంలో సూర్యా స్కూల్ కరెస్పాండంట్ డి. సత్తిబాబు, మోడరన్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేత గ్రంధి వెంకటరాజు మృతికి మంత్రి సుభాష్ సంతాపం.

ప్రజాభూమి,రామచంద్రపురం.



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గ్రంధి వెంకటరాజు అకాల మరణానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం అమరావతి నుంచి రామచంద్రపురం చేరుకున్న మంత్రి సుభాష్ నేరుగా గ్రంది ఇంటికి చేరుకొని, ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మృత దేహంపై తెలుగుదేశం పార్టీ కండువాను కప్పి నివాళులు అర్పించి చివరి వీడ్కోలు పలికారు. గ్రంది వెంకటరాజు పార్టీకి చేసిన సేవలు అద్వితీయమని, నీతి, నిబద్ధత కలిగిన నాయకున్ని పార్టీ కోల్పోయింది అన్నారు. కష్టకాలంలో ఉన్న అయన కుటుంబానికి తాము అండగా ఉంటామని కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్య%శీ% చెప్పారు. అలాగే ఆయన కుటుంబాన్ని మంత్రి తండ్రి, సత్యం, నియోజవర్గంలోని కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో భారత సైన్యానికి సంఘీభావం.

ప్రజాభూమి,రామచంద్రపురం.




రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో భారత సైన్యానికి సంఘీభావం తెలియజేస్తూ పలువురు ఆపరేషన్ సింధూర్ సెథల్యూట్ చేస్తూ, జయహెూ భారత్,పాకిస్తాన్ ఉగ్రవాదులు నశించాలని అని నినాదాలు చేస్తూ గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాశ్మీర్ పహల్గామలో పాకిస్తాన్ ఉగ్రవాదుల చేసిన దాడులకు ప్రతీకారంగా మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు మహిళా ఆర్మీ నాయకత్వంలో చేసిన ఆపరేషన్ సింధూర్ విజయవంతమై పాకిస్తాన్ ఉగ్రవాదుల శిబిరాలను ధ్వసం చేసి ఉగ్రవాదులను అంతం చేసిన మహిళా ఆర్మీ నాయకత్వాన్నీ అభినందించారు. అదేవిధంగా మన భారత త్రిదళాల క్షేమాన్ని కోరుతూ భగవంతుణ్ణి ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ నరహరశెట్టి సర్తిబాబాబు, సచివాలయం, డ్వాక్రా, రెవిన్యూ సిబ్బంది,ఉపాధి హామీ కార్మికులు,గ్రామ ప్రజలు,యువత తదితరులు పాల్గొన్నారు

## మార్గాని భరత్ ఫౌండేషన్ చలివేంద్రం ప్రారంభం
### మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాజమహేంద్రవరం కొత్తపేట రంభ ఊర్వశి థియేటర్ సెంటర్ వద్ద మార్గాని భరత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మాజీ ఎంపీ, వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ శుక్రవారం ప్రారంభించారు. మజ్జిగ పంపిణీ చేసారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సొంతఇంటికలను సాకారం చేస్తు ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



అందరికీ ఇండ్లు అనే ప్రభుత్వ దార్శని కతకు అనుగుణంగా సొంత ఇంటి కలను సాకారం చేస్తూ ప్రభుత్వ లక్ష్యాలను చేరు కోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా స్థాయిలో గృహ నిర్మాణాల పురోగతిపై గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లతో సమీ క్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా చేపట్టిన గృహాలలో 61 శాతం మాత్రమే పురోగతి సాధిం చారని మరో రెండు వారా లలో నిర్మాణం తుది దశకు చేరుకుని లింటల్ రూపు స్థాయిలలో ఉన్న గృహాలను పూర్తి చేసి 80% పురోగతి సాధించాలని ఆదేశించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన,అర్బన్ ద్వారా అందరికీ గృహ నిర్మాణాలను అమలు చేస్తోందని తద్వారా పట్టణ ప్రాంతా ల మురికి వాడల నివాసి తులు, దారిద్య రేఖకు దిగువన ఉన్నఆర్థికంగా వెనుక బడిన పేదలకు గూడును ఏర్పాటు చేయడంలో ఇంజనీర్లు ప్రత్యేక చొరవ చూపాలన్నారు లబ్ధిదారులను చైతన్య పరుస్తూ మధ్యలో నిలిచి పోయిన గృహాలను ప్రభుత్వం ప్రకటించిన అదనపు సాయం తో పూర్తిచేసి లక్ష్యాలు చేరుకోవాలని ఆదేశిం చారు.వ్యక్తిగత గృహ నిర్మాణాలను వేగవంతం చేస్తూ నిరుపేదలకు సొంత గూడును సమకూర్చాల న్నారు. అందరికీ గృహనిర్మాణం కల్పించాలనే ప్రభుత్వ నిబద్ధతను దృష్టిలో ఉంచుకుని, కచ్చా మరియు శిథిలావస్థలో నివసిస్తున్న కుటుంబాలకు ప్రాథమిక సౌకర్యాలతో కూడిన పక్కా ఇంటిని గ్రామీణ్ ద్వారా అందించడం జరుగుతోందన్నారు మన ఇల్లు మన గౌరవం( అందరికీ గృహ నిర్మాణం) పథకం నిరుపే దలకు సబ్సిడీతో గృహాలను అందించడా నికి,ప్రతి పౌరుడికి సరైన ఇల్లు అందుబాటులో ఉండేలా చూసుకోవడం, నిరాశ్ర యులను తగ్గించడానికి ఉద్దేశింప బడిందన్నారు. ఇంజ నీర్లు పనితీరు మెరుగుపరుచుకుని ఆశించిన పురోగతిని సాధించాలన్నారు. సిబ్బంది కొరత ఉంటే సచివాలయ ఇంజనీర్లను నియమించుకోవచ్చునని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని ఆ మేరకు ఇంజనీర్లను నియమిస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేద, ఆర్థికంగా బలహీన వర్గాల వారికి తక్కువ ధరలో గృహాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారుఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ పిడి ఎంవీ నరసింహారావు, ఈ ఈలు డి ఈలు ఏఈలు పాల్గొన్నారు.

# ఉగ్రవాదం అంతం లక్ష్యంగా త్రివిధ దళాలు - మంత్రి సుభాష్.

### జయహెూ.. ఆపరేషన్ సింధూర్

ప్రజాభూమి,రామచంద్రపురం.



ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాద నిర్మూలనే లక్ష్యంగా భారతీయ సాయుధ దళాలు చేస్తున్న దాడులను చూస్తుంటే చాలా గర్వంగాఉందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. ఉగ్రదాడిలో మతం చూసి ప్రాణాలు తీయడం ఎంతో బాధాకరం. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో, సహకారంతో దెబ్బకు దెబ్బ తీసిన ఆర్మీ జవాన్లకు సలాం. ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ స్థావరాలని ధ్వంసం చేసిన ఆర్మీ జవాన్లకు ఉద్యమ నమస్కారాలు. ఎంతో సాహసో పేతంగా ఆర్మీ జవాన్లు చేపట్టిన ఈ ఆపరేషన్ ఉగ్రవాదుల గుండెల్లో సింహస్వప్నంలా నిలిచింది. కోట్లాదిమంది భారతీయులు గర్వంగా తలపైకెత్తుకుని భారత్ కు జేజేలు పలుకుతున్నారు. త్రివిధ దళాలకు అండగా నిలుద్దాం. రాబోయే రోజుల్లో భారతదేశం వైపు చూడాలంటే ఉగ్రవాద సంస్థల గుండెల్లో వణుకు పుట్టి భయపడే పరిస్థితి ఉండాలి. ఇప్పటివరకు ఎన్నో అక్రమాలు చేసిన పాకిస్తాన్ ను వదిలిపెట్టాం.. ఇకనుంచి వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఖబర్దార్ పాకిస్తాన్ ద్రోహుల్లారా.. మా దేశమంతా ఒకేసారి "జై భారత్ "అనే నినదిస్తే ఆ శబ్దానికే సగం చస్తారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మాది ప్రజా ప్రభుత్వం- అర్జీలన్నీ పరిష్కరిస్తాం: ప్రజా దర్బార్లో అర్జీలు స్వీకరించిన మంత్రి సుభాష్

ప్రజాభూమి,రామచంద్రపురం.



తమది ప్రజా ప్రభుత్వమని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తూ, ప్రజా దర్బార్ నిర్వహిస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శుక్రవారం రామచంద్రపురంలో మంత్రి తన క్యాంపు కార్యాలయంలో ప్రజల సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ లో పాల్గొని వివిధ గ్రామాల నుంచి ప్రజల నుండి వచ్చిన అర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీలను క్షుణంగా పరిశీలించి తక్షణ చర్యలు గైకొంటామని మంత్రి సుభాష్ ఈసంధర్భంగా అర్జీదారులకు హామీ ఇచ్చారు. తనకు మూడు చక్రాల బండి కావాలని కోరుతూ ఒక దివ్యాంగుడు మంత్రి సుభాష్ ను కోరగా వెంటనే స్పందించిన మంత్రి తక్షణం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర పురోభివృద్ధి స్వర్ణాంధ్ర సాధన లక్ష్యంతో కూటమి ప్రభుత్వ పాలన ముందుకు సాగుతుందన్నారు. రామచంద్రపురంలోనే కాకుండా ప్రజా రాజధాని అమరావతిలోనూ ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో కూటమి పార్టీ కి చెందిన పలువురు నాయకులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో పాలు రొట్టెలు పంపిణీ

ప్రజాభూమి,రామచంద్రపురం.




రామచంద్రాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు,బాలింతలకు పాలు రొట్టె పోలిశెట్టి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు . ఈ మేరకు శుక్రవారం ప్రశ్న ఆధ్వర్యంలో ప్రతి నెల 9వ తారీఖున పంపిణీ చేసే పాలూరు గట్టు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ రామచంద్రాపురం నియోజకవర్గ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ , జనసేన పట్టణ అధ్యక్షులు ఏరియా ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యులు గొల్లపల్లి కృష్ణ , డాక్టర్ కళ్యాణ బాబు , బక్కి రవీంద్ర , శాఖ వీరన్న కాపు ఆనంద్ ,చక్రి ,జనసేన జిల్లా కార్యదర్శి సంపత్ ,కోలా సూరిబాబు , ఎన్డీఏ కూటమి సభ్యులు ఆసుపత్రి సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి భక్తులను ఇబ్బంది పెడుతున్న వ్యాపార మైకుల గోల

### ఆలయ ప్రదక్షిణ లైన్లు లోనే మార్మోగుతున్నాయి

ప్రజా భూమి వాడపల్లి



కోనసీమ తిరుపతిగా ప్రసిద్ధి చెంది రోజు రోజుకు విశేష భక్తుల ఆదరణ చూరగొంటున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద వ్యాపార మైకుల గోల అధికమైంది.భక్తుల అసహనానికి గురిచేస్తున్నాయి. ఏడు శనివారాల వాడపల్లి వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నినాదం తో ఈ ఆలయం విపరీతమైన ప్రాచుర్యాన్ని పొందింది.పొందుతూనే ఉంది. అయితే ఈ ఆలయంలో స్వామి వారి దర్శనం ఎంత ముఖ్యమో అంతే ప్రాధాన్యత ఇస్తూ ఈ ఆలయం చుట్టూ ఏడు ప్రదర్శనలను భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో చేపడతారు. గోవింద నామస్మరణలతో తిరుగుతూ ఉంటారు.ఇలా ప్రదక్షిణ చేసే భక్తులకు వ్యాపారులు పెట్టే మైకుల గోల తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది.ఈ గోల ఎక్కడో అయితే అంతగా చెప్పుకోనవసరం లేదు. ఏకంగా ప్రదక్షిణ క్యూలైన్ల లోనే. స్థానికంగా ఉండే భక్తులకు ఈ గోల కొంత అలవాటైపోయినప్పటికీ ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఈ మైకుల నుండి తాజా ఉల్లిపాయలు, వెల్లుల్లి పాయలు, పచ్చిమిరప కాయలు వంటి శబ్దాలు అయోమయానికి గురిచేస్తున్నాయి. కలియుగ వెంకటేశ్వర స్వామి గా ప్రసిద్ధికెక్కిన తిరుమల ఆలయంకు ఏమాత్రం తీసు పోకుండా ప్రతి శనివారం ఇక్కడకు భక్తులు వస్తున్నారు. అలాంటి పరిస్థితుల్లో ఇలాంటి వ్యాపారాల గోల ఉండడం అంత సమంజసమైన విషయం కాదు. తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయ మాదిరిగానే ఇక్కడ కూడా "ఓం నమో వెంకటేశాయ.." అనే స్వరం మైకుల నుంచి వినిపిస్తూ భక్తులను ఆధ్యాత్మికతవైపు నడిపిస్తూ ఉంటుంది.

అసలే ఈ మైకల గోలతో విసిగిపోయి మానసిక ప్రశాంతత కోసం ఆలయానికి వస్తుంటే ఈ ఆలయం వద్ద కూడా ఇలాంటి మైకులు ఉండటం చాలా విచారకరం. ఇప్పటికైనా దేవస్థాన అధికారులు, కమిటీ వారు ఈ వ్యాపారాల గోల తగ్గిస్తే మంచిదని భక్తులు కోరుకుంటున్నారు.ఆ వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేసి ప్రదక్షిణ సమయంలో విసిగి పుట్టించకుండా చేయవలసిన బాధ్యత దేవస్థాన అధికారులు పై ఉంటుంది. అలాగే కొందరు వ్యాపారులు ఈ ప్రదక్షిణ లైన్లు లోకి చొరబడి అమ్మకాలు చేపట్టడం కూడా భక్తులకు చిరాకు పుట్టిస్తుంది.అలాగే యాచకుల గోల కూడా ఎక్కువైంది. భక్తులు ఎక్కడ ఉంటే అక్కడ యాచకులు ఉండడం సర్వ సాధారణమే.అయితే ఈ యాచకులు తగిన ప్రదేశాలకు పరిమితం అయితే పర్వాలేదు. ఇలా భక్తిశ్రద్ధలతో ప్రదర్శన చేసే ప్రాంతాల్లోకి రావడం ప్రసిద్ధి చెందిన, చెందుతున్న దేవాలయాలకు మంచిది కాదు.ఈ విషయాలన్నీ దేవస్థానం అధికారులు, కమిటీ వారు గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# రాజానగరం లో ఒక దళిత నాయకుడు పై అహంకార దౌర్జన్యం

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాజానగరం ఒక పార్టీ కి చెందిన దళిత యువకుడు రాజు పై అదే పార్టీకి చెందిన ముఖ్య నాయకులు బెదిరించి వారికి ఫోన్ చేసి వాడకూడని అసభ్య పదజాలంతో దూషిస్తూ, కులాన్ని కించపరిచే విధంగా అతని మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రవర్తించిన తీరు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. అంతే కాకుండా దళిత సామాజిక వర్గాన్ని కించపరచుతూ తిట్టి అవమాన పరిచిన నాయకులు మీద పోలీస్ కంప్లీట్ ఇచ్చిన పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అవమానకరమని బాధిత వ్యక్తి రాజు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం లో దళితులకు ఏ రకమైన అన్యాయం జరిగిందో ఇప్పుడు కూడా అదే అహంకారం దళితులను మట్టి కరిపిస్తూ, కొంతమంది నాయకులు అదే రౌడీయిజాన్ని ప్రస్తుత ప్రభుత్వం సహకరిస్తుందా? అన్నట్లుగా ఉందని దళిత నాయకులు మనోవేదనకు గురవుతున్నారు. జరిగిన విషయం రాజు సంబంధిత పార్టీ నాయకుడు దృష్టికి తీసుకెళ్లగా పార్టీ కి ఇబ్బంది వద్దు అనడం తో ఒక్కసారిగా ఆ దళిత యువకుడు తీవ్ర అసహనం, ఆవేదనకు గురయ్యాడు. పిమ్మట బాధిత వ్యక్తి తిరుగుబాటు చేయదలచి కుల పెద్దలను ఆశ్రయించగా కుల పెద్దలు అతనికి ఏకాభిప్రాయంతో అండగా నిలిచారు. అహంకారం తో దళితులకు చేస్తున్న అసభ్యకర మాటల నోరు జారుడు విషయం లో రాజానగరం నియోజకవర్గం ఒక్కసారిగా ఉలిక్కి పడిందని రాజు చెప్తున్నారు.

దళిత సంఘ నాయకులు అందరూ తన వెంట ఉండి సపోర్ట్ చేస్తున్నారని రాజు తెలిపారు. ఈ విషయమై సీతానగరం పోలీస్ లకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేశారని ఆయన అన్నారు.రాజు,అతని కుటుంబ సభ్యులను కూడా భయభ్రాంతులను చేస్తున్న ఈ విషయంపై సీఎం చంద్రబాబు నాయుడుకి సమాచారం చేరాలా చూసి రాజుకి న్యాయం చేయాలంటూ దళితులు డిమాండ్ చేస్తున్నారు.

## కుక్కల బెడద నుంచి విముక్తి కల్పించి చెత్త సేకరణ ను క్రమబద్ధీకరించండి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల పట్టణం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో, కుక్కల బెడద విపరీతంగా ఉందని తరచూ దాని కారణంగా పిల్లలు మరియు పెద్దలు కూడా కుక్క కాటుకు గురవుతున్నారని దీనిపైన తగు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్వర్ పోరుమామిళ్ల మేజర్ గ్రామపంచాయతీ అధికారి రవి శంకర్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో తరచూ వీధి కుక్కలు పగలు రాత్రి తేడా లేకుండా స్వైర విహారం చేస్తూ, పిల్లలు మరియు పెద్దలందరినీ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, ఎక్కువగా ఈ వేసవి కాలంలో చిన్నపిల్లలు సాయంత్రం పూట ఆరుబయట, వీధులలో ఆడుకుంటున్నటువంటి సందర్భాల్లో కుక్కకాటు గురవుతున్నారని, వీటిపైన తగు చర్యలు తీసుకొని వీటిని దూర ప్రాంతాలకు తరలించాలని కోరుతూ అలాగే చెత్త సేకరణ కూడా ప్రతి దినం పంచాయతీ పరిధిలోని అన్ని వీధులలో కోలాహలంగా సేకరించాలని ఆయన ఈవో కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పౌరులు పీరా,షరీఫ్, భాష తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ తల్లికి పసుపు,కుంకుమ, సారె సమర్పించుటకు బయలుదేరిన పూర్వపు పిఠాదిపాతి కుమారులు

### శ్రీ వెంకటాద్రి స్వామి, వీరంభట్లయ్య స్వామి, శ్రీ దత్తాత్రేయ స్వామి వారి దంపతులు

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



జగద్గురు శ్రీ మద్వి రాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన గురు పూజ మహోత్సవాల సందర్భంగా మాత గోవిందమాంబ శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి వారి రథోత్సవం మరుసటి రోజు గతంలో ఆనవాయితీగా జరుగుతున్నటువంటి గ్రామ దేవత శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి జాతరను మళ్ళీ ప్రారంభించాలనే ఉద్దేశంతో బ్రహ్మంగారిమఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ,మేనేజర్ ఈశ్వరయ్య చారి పర్యవేక్షణలో కనుమ పోలేరమ్మ అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర సారెతో బయలుదేరిన బ్రహ్మంగారి వంశస్థులు పూర్వపు పీఠాధిపతులు శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వాముల వారి కుమారులు శ్రీ వెంకటాద్రి స్వామి, వీరంభట్లయ్య స్వామి, శ్రీ దత్తాత్రేయ స్వామి వారి దంపతులు, గ్రామ ప్రజలు, భక్తులు బయలుదేరినారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మండలంలోని పలు గ్రామాలలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుం దని విద్యుత్ రూరల్ ఏఈ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. 33 కెవి లైన్స్ క్రింద చెట్లు తొలగించు కార్యక్రమం ఉన్నందువలన నల్లపురెడ్డి పల్లె, ఈ కొత్తపల్లి, ఐజి కార్లర్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, వ్యవసాయ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఉదయం ఏడు గంటల నుంచి పది గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరా యం కలగనుందని ఆయన తెలిపారు. కావున ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## మురళి నాయక్ ఆత్మకు శాంతి కలగాలి

### కుటుంబాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి- ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



సత్యసాయి జిల్లాకు చెందిన జవాను మురళి నాయక్ యుద్ధభూమిలో ప్రాణాలు కోల్పోయిన వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఎంపీ వైయస్అవినాష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదేశం కోసం మురళి నాయక్ వీర మరణం పొందారు అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, మురళి నాయక్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా అన్నారు.దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మురళి కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు అన్ని విధాలుగా అండగా ఉండాలని ఆయన కోరారు.

## త్రిబుల్ ఐటీ లో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా

ప్రజాభూమి, వేంపల్లె




ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో విద్యార్థులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను అందించినట్లు డిఇ వెంకట నాగేంద్ర తెలిపారు. గురువారం సాయంత్రం వీచిన ఈదురు గాలులకు చెట్లు కొమ్మలు విరిగి విద్యుత్ వైర్లపై పడడంతో రెండు గంటల పాటు విద్యుత్ అంతరాయం ఏర్పడిందని తెలిపారు. దీంతో వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి సిబ్బందితో మరమ్మతులు చేయించారు. అనంతరం విద్యుత్ సరఫరాను పునరుద్ధించి యథావిధిగా విద్యార్థులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను అందించినట్లు చెప్పారు. విద్యుత్ ను సకాలంలో అందించినందుకు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమార స్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్ లు అభినందించారు. ఆర్కేవ్యాలీ క్యాంపస్ లో ఉన్న పియుసి 1 విద్యార్థులకు సెమిస్టర్ – 2 పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ట్రిపుల్ ఐటీ అధికారులు ఎప్పటికప్పుడు స్పందించి విద్యుత్ సమస్యలతో ఇతర సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకొంటున్నారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా ఎప్పుడుకప్పుడు త్రిబుల్ ఐటీ అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## రాష్ట్ర ఉత్తమ సంక్షేమ అధికారిణి గా ఎంపికైన కళావతి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల ప్రభుత్వ గిరిజన సమీకృత బాలికల వసతి గృహం సంక్షేమ అధికారి కళావతి రాష్ట్ర ఉత్తమ సంక్షేమ అధికారినిగా ఎంపికయ్యారు . అమరావతిలోని తుమ్మలపల్లె కళాక్షేత్రంలో పదో తరగతిలో గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాలలో 2024- 25 10వ తరగతి పరీక్ష ఫలితాలలో రాష్ట్ర ప్రథమ ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్న సందర్భంగా విద్యార్థినిలు మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన హాస్టల్ వార్డెన్ ఈరి కళావతి కి రాష్ట్ర మంత్రులు డోల బాల వీరాంజ నేయ స్వామి గుమ్మిడి సంధ్యారాణి, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఘనంగా సత్కరించి ప్రశంస పత్రాన్ని సీల్డ్ చేతులమీదుగా ఉత్తమ సంక్షేమ అధికారినిగా అవార్డు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు అనేక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. పదవ తరగతి అందరూ గర్వించ దగ్గట్లు ఫలితాలు ప్రభుత్వ గిరిజన సమీకృత బాలికల వసతి గృహంలో విద్యార్థులు సాధించడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత పుస్తకా లతో పాటు అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులను, కళావతిని వారు అభినందించారు.

## మురళి నాయక్ ఆత్మకు శాంతి కలగాలి: కడప జిల్లా ఉపాధ్యక్షుడు

ప్రజా భూమి తొండూరు



సత్యసాయి జిల్లాకు చెందిన జవాను మురళి నాయక్ యుద్ధభూమిలో ప్రాణాలు కోల్పోయిన వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని వైకాపా కడప జిల్లా ఉపాధ్యక్షుడు డివి శశికాంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదేశం కోసం మురళి నాయక్ వీర మరణం పొందారు అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, మురళి నాయక్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మురళి కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా అండగా ఉండాలని ఆయన కోరారు.

## జీతాలు చెల్లించేందుకు కృషి..విధుల్లోకి చేరండి- టిడిపి నేతలు రామమునిరెడ్డి, షబ్బీర్

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న వివిధ కార్మిక సిబ్బందికి జీతాలు చెల్లించేలా కృషి చేస్తామని, వెంటనే ధర్నా విరమించి తమ విధుల్లోకి చేరాలని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రామముని రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ లు అన్నారు. గత ఐదు నెలల నుంచి తమకు జీతాలు చెల్లించడం లేదని, పంచాయతీలో పని చేస్తున్న వివిధ కార్మిక సిబ్బంది గురువారం ధర్నాకు దిగారు. దీంతో శుక్రవారం టిడిపి నేతలు కలిసి ఇఓ రామసుబ్బారెడ్డితో మాట్లాడారు. వెంటనే వీరికి జీతాలు చెల్లించాలని కోరారు. జీతాల మంజూరుకు ఇఓ సానుకూలంగా స్పందించి వీరికి హామీ ఇచ్చారు. దీంతో వివిధ కార్మిక సిబ్బంది ఇచ్చిన హామీ మేరకు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తెలంగాణ వలి, వేమాకుమార్, దక్కారమేష్, మహమ్మద్, యాసిన్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరాధన మహోత్సవాలలో భాగంగా మహా నైవేద్యం పంపిణి మఠం ఫిట్ ఫర్సన్ శంకర్ బాలాజీ

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



శ్రీ మద్వి రాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన గురు పూజ మహోత్సవాల సందర్భంగా ఫిట్ ఫర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి పర్యవేక్షణ లో పూర్వపు పిటాధిపతి కుమారుల ఆధ్వర్యంలో మహా నైవేద్యం భక్తులకు పంపిని చేయడమైనది.ఈ రోజు తో బ్రహ్మంగారి మఠం లో ఆరాధన మహోత్సవాలు ముగి సాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## భరతమాత ముద్దుబిడ్డ మురళి నాయక్ కి అశ్రునివాళి

### వీర జవాన్ కు అశ్రునివాళి అర్పించిన పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



దేశభద్రత లో తన ప్రాణాలను ఫణంగా పెట్టి వీర మరణం పొందిన మురళి నాయక్ త్యాగం మరువ లేనిదని,మురళి నాయక్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, ఆయన చూపిన ధైర్య, సాహసాలు దేశానికేగర్వ కారణమని పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన జవాను మురళి నాయక్ యుద్ధభూమిలో ప్రాణాలు కోల్పోయిన వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది అన్నారు. దేశం కోసం మురళి నాయక్ వీర మరణం పొందారు అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, మురళి నాయక్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాను అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మురళి కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా అండగా ఉండాలన్నారు.

## సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా లో అంతరాయం

### ఏ ఈ భరణికృష్ణ,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కుళ్ళాయప్ప

ప్రజాభూమి, బ్రహ్మంగారి మఠం



బ్రహ్మంగారి మఠం మండలం లో శనివారం అనగా 10/05/2025 ఉదయం 8.00 ల నుండి 12.30 గ%శీ%. ల వరకు సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా బి.మఠం, బద్వేలు,గోపవరం, అట్లూరు మండలాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భరణికృష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కుళ్ళాయప్ప తెలియచేశారు. వ్యవసాయ వినియోగదారులు మరియు గ్రూహోపకరణ వినియోగదారులు సహకరించవలసినదిగా కోరడమైనది అని తెలిపారు.

## ఇక వైస్ చైర్మన్ వంతు...!-అవిశ్వాసానికి పావులు కదుపుతున్న కూటమి కౌన్సిలర్లు

### -ఎమ్మెల్యే ఆశీస్సుల కోసం ఆశావాహుల తాపత్రయం

ప్రజాభూమి, హిందూపురం టౌన్




గతంలో అధికార వైకాపా ఖాతాలో ఉన్న హిందూపురం మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా మున్సిపల్ వైస్ చైర్మన్ స్థానాన్ని కూడా తమ ఖాతాలో వేసుకోవాలని కూటమి కౌన్సిలర్లు పావులు కదుపుతున్నారు. ఇందులో భాగంగా కాల పరిమితి ముగిసిన మున్సిపల్ వైస్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టి కూటమి పార్టీ కౌన్సిలర్ కు వైస్ చైర్మన్ స్థానాన్ని కట్టబెట్టాలని ఆయా పార్టీల నేతలు సమాలోచనలు చేస్తున్నారు.హిందూపురం పురపాలక సంఘంలో మొత్తం 38 వార్డులు ఉన్నాయి. 2021లో జరిగిన ఎన్నికల సమయంలో 29 వార్డులలో వైకాపా విజయకేతనం ఎగరవేయగా, ఆ సమయంలో ప్రతిపక్షంలో ఉన్న తెదేపా 6 స్థానాలు, బిజెపి, ఎంఐఎం చెరొక స్థానం దక్కించుకోవడంతో పాటు 13వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన వెంటనే గెలిచిన కౌన్సిలర్ ఆ సమయంలో అధికారంలో ఉన్న వైకాపా జత కట్టారు. దీంతో వైకాపాకు 30 మంది కౌన్సిలర్లు ఉన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల అనంతరం వైకాపా చేతిలో ఉన్న హిందూపురం మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని మూడు నెలల క్రితం కైవసం చేసుకొన్న తెదేపా, తాజాగా వైస్ చైర్మన్-1 పదవిపై దృష్టి సారించింది. వైస్ చైర్మన్ -1 జబీవుల్లా పదవీ కాలం ఇటీవలే నాలుగేళ్ల పూర్తికావడంతో అతని పై అవిశ్వాస తీర్మానానికి తెదేపా సిద్ధమవుతోంది. వెంటనే 21 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ ఈ నెల 12వ తేదీన వైస్ చైర్మన్ ఎంపిక ప్రక్రియను చేపట్టారు. దీనికోసం ప్రొసిడింగ్ అధికారిగా సబ్ కలెక్టర్ ను నియమించారు.

జబీవుల్లాపై సొంత పార్టీలోని వైకాపా కౌన్సిలర్ల లోనే వ్యతిరేకత ఉంది. దీంతో అవిశ్వాసానికి వారు మద్దతు పలుకుతుండటంతో తెదేపా ప్రయత్నాలు చేస్తోంది. మైనార్టీ వర్గానికి చెందిన జబీవుల్లాను పదవి నుంచి దింపితే, అదే వర్గానికి చెందిన తెదేపాలో చేరిన కౌన్సిలర్ లకు ఇస్తారా ఇతర సామాజిక వర్గాల వారికి కేటాయిస్తారా అన్నది ప్రశ్నగా ఉంది. తెదేపా నుంచి గెలిచిన 6 మంది కౌన్సిలర్లలో వైశ్య, వడ్డే, దళిత సామాజిక వర్గానికి చెందిన కౌన్సిలర్లు ఉన్నారు. ఇందులో ఇప్పటి వరకు వడ్డే, దళిత సామాజిక వర్గాల వారికి పార్టీలో ఎటువంటి గుర్తింపు ఇవ్వలేదని, కనీసం 8 నెలల పాటు ఉండే వైస్ చైర్మన్ పదవి అయిన తమ సామాజిక వర్గానికి కేటాయించాలని ఆయా సామాజిక వర్గాల నుంచి పార్టీ నాయకులపై ఒత్తిడి పెడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇక కూటమిలో జతకట్టిన బిజెపి సైతం వైస్ చైర్మన్ తమకు కేటాయించాలని కోరినట్లు తెలుస్తోంది. అయితే వైకాపా నుంచి తెదేపాలో చేరే సమయంలోనే 5వ వార్డు కౌన్సిలర్ ఇర్షాద్ కు వైస్ చైర్మన్ ఇస్తామని పార్టీ నాయకులు హామీ ఇచ్చినట్లు సమాచారం. ఇందులో భాగంగా అవిశ్వాస సమావేశాన్ని నిర్వహించాలని, సభ్యుల సంతకాలతో కూడిన ఫారం-1 పత్రాన్ని ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు అందజేశారు. దీంతో సమావేశ నిర్వహణకు అధికార యంత్రాంగం అవసరమైన చర్యలు చేపట్టింది. కాగా తమకు అంటే తమకే వైస్ చైర్మన్ పదవిని కేటాయించాలని అధికార పార్టీ నేతలపై ఒత్తిళ్లు తెస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన వైస్ చైర్మన్ జబీవుల్లా స్థానంలో వైస్ చైర్మన్ ఎంపిక జరుగుతున్నది. మైనార్టీ వర్గానికి కేటాయిస్తే అందులో ముందు వరుసలో 5వ వార్డులో గెలుపొందిన పెప్సీ ఇర్షాద్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇతనితో పాటు ఇదే సామాజిక వర్గంలో ఉన్న అయూబ్ పోటీ పడుతున్నారు. ఇదే విధంగానే ఇప్పటివరకు మైనారిటీ సామాజిక వర్గంలో మహిళలకు ఎక్కడా గుర్తింపు ఇవ్వలేదని, మైనార్టీ మహిళలను గుర్తించి మహిళలకు కేటాయించాలని ఏడవ వార్డు నుంచి గెలుపొందిన నాసిరా భాను సైతం పదవిని ఆశిస్తున్నట్లు సమాచారం. వైస్ చైర్మన్ పదవి కోసం తీవ్రమైన పోటీ నెలకొనడంతో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆశీస్సులు ఎవరికి ఉంటే వారినే ఆ పదవి వరిస్తుందన్న అభిప్రాయాలను నేతల వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా వైస్ చైర్మన్ పై అవిశ్వాసం వీగిపోతుందా, నెగ్గుతుందా అన్నది వేచి చూడాల్సిందే.

## దేవత రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి, తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండల పరిధిలోని పరిధిలోని పూతలపట్టు... నాయుడు పేట జాతీయ ప్రధాన రహదారి తన పల్లి క్రాస్ తాజ్ హోటల్ సమీపంలో దేవత రెస్టారెంట్ ను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు. ముందుగా రెస్టారెంట్ కు చేరుకున్న ఎమ్మెల్యేకి దేవత రెస్టారెంట్ యజమానులు చిరంజీవి,సాయి పుష్పగుచ్ఛాలు అందించి దుశ్శాలవతో ఘనంగా సత్కరించి సాదరంగా ఆహ్వానించారు అనంతరం టిడిపి నాయకులతో కలిసి అల్పాహారం చేసిన అనంతరం రెస్టారెంట్ యజమానులతో మాంసాహారం టిఫిన్ చాలా రుచికరంగా ఉందని భుజం తట్టి మెచ్చుకున్నారు ఖాళీగా ఉన్న సమయంలో తరుచూ మీ హోటల్ కు వస్తామని సపోర్ట్ చేసారు ఈ సందర్భంగా సాయి , చిరంజీవి లు మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉండే విధంగా 24 గంటలు రుచిగా శాఖాహారం , మాంసాహారం టిఫిన్, భోజనం సరసమైన ధరలకు అనుగుణంగా ఉంటాయని చెప్పారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సబ్సిడీ ద్వారా రైతులకు వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని..!

ప్రజా భూమి,చంద్రగిరి:



చంద్రగిరి మండల ఎంపీడీవో కార్యాలయం ఆవరణములో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా, రైతులకు వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లు పంపిణీ కార్యక్రమానికి, ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పులివర్తి నానిపాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం మనీ,పార్టీలకు అతీతంగా మండలంలోని రైతులందరికీ పనిముట్లు పంపిణీ, పశువుల దాణా పంపిణీ చేస్తున్నామని తెలిపారు.చంద్రగిరి మండలంలో మినీ గోకులాలు 483 అప్లై చేయగా, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం 103 మంజూరు చేసిందన్నారు. చంద్రగిరి మండలంలో సుమారు 2లక్షల 65 వేల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రైతులకు పనిముట్లు పంపిణీ చేసినట్టు తెలిపారు.చంద్రగిరి నియోజకవర్గంలో రైతులు పడుతున్న కష్టాలను అసెంబ్లీలో ప్రస్తావించి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చమనాయుడు వారి దృష్టికి తీసుకువెళ్లినట్లు రైతులకు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతు కష్టాలను దృష్టిలో ఉంచుకొని చంద్రగిరి మండలంలోని 15మంది రైతులకు సబ్సిడీ రూపంలో 15 వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశామన్నారు. పాడి రైతుల కష్టాలు తెలుసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారిని ఆదుకోవాలని ఉద్దేశంతో మరో ముందు అడుగు వేసి సబ్సిడీలో పశువుల దానాను రైతులకుఅందించారు.చంద్రగిరి మండలంలోని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 370 పశువుల దాణా బ్యాగ్ లను మంజూరు చేసింది.పశువుల దాణా 50 కేజీల బస్తా ధర 1100 రూపాయలు ....ప్రభుత్వం రాయితీ సబ్సిడీ పోను రైతులకు 555 రూపాయలకు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు.ఈ నెలాఖరిలో అన్నదాత సుఖీభవ 20,000 రూపాయల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుందనిఅన్నారుఅనంతరంరైతులకు వ్యవసాయ పనిముట్లను , పశువుల దాణాను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత జాతీయ విజ్ఞాన సంపద :డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి






ప్రజాభూమి, రామచంద్రపురం

దేశం ప్రధాన ఆర్థిక శక్తిగా ఎదుగుతోందని, యువతను జాతీయ సంపదగా తీర్చి దిద్దడంలో ఉన్నత విద్య కీలక పాత్ర పోషిస్తుందని జె.ఎన్.టి.యు ఇంజనీరింగ్ కళాశాల, పులివెందుల మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం బి. ఫార్మసీ చివరి సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేణుగోపాల్ రెడ్డి, మరియు గౌరవ అతిథిలగా రేణిగుంటకు చెందిన గ్లోరి ఫార్మా కమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రామచంద్రారెడ్డి మరియు జె.ఎన్.టి.య. ఇంజినీరింగ్ కళాశాల, కలికిరి వైస్ ప్రిన్సిపాల్ త్యాగరాజన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మాతన టెక్నాలజీని విద్యార్థులు అవగాహన చేసుకుంటూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో త్యాగరాజన్ మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులకు ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కణశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు వృత్తి పరంగా ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ప్రసంగించారు.ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసుల విస్తృత తనిఖీలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం జిల్లా వ్యాప్తంగా అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం ప్రధాన పట్టణాలలో కొనసాగుతున్న తనిఖీలు.... ఈ సందర్భంగా మార్కాపురంలో డిఎస్పి నాగరాజు , సీఐ సుబ్బారావు ఆధ్వర్యంలో పట్టణంలోనే ప్రధాన కూడళ్లు, లాడ్జి లలో, ఆర్టీసీ బస్టాండ్, ప్రైవేట్ ట్రావెల్స్, తదితర ముఖ్యమైన ప్రాంతాలలో తనిఖీలు చేపట్టారు. ప్రతి ఒక్కరి వివరాలపై ఆ తీస్తున్న పోలీసులు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, సైదుబాబు, డాక్టర్ రాజమోహన్, రూరల్ ఎస్సై అంకమ్మ రావులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డివైడర్ ని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు తప్పిన పెను ప్రమాదం

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం పట్టణంలోని కాలేజీ రోడ్డు లోని డివైడర్‌ను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు ఈ సంఘటన శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ డిపోకు చెందిన బస్సు మార్కాపురం వస్తున్న క్రమంలో డ్రైవర్ నిద్ర మత్తు వల్ల డివైడర్‌ను ఢీకొట్టారని తెలిపారు.. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## 11న శ్రీ లక్ష్మి నృసింహ స్వామి జయంతి మహోత్సవం

ప్రజా భూమి, చంద్రగిరి:



నియోజకవర్గ పరిధిలోని పెరుమాళ్ళపల్లెలో ప్రతిష్టించబడినశ్రీ లక్ష్మి నృసింహస్వామిజయంతి మహోత్సవాలను ఈనెల 11వ తేదిఆదివారం ఘనంగా నిర్వహిస్తున్నట్లుఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు ఏ.చెంగారెడ్డి,ఎ.ఉమాపతి రెడ్డిలుసంయుక్తంగా తెలిపారు. ఉత్సవంలో భాగంగా ఆదివారం ఉదయంసుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొని 6 గం"లకుసుగంధ ద్రవ్యాలతో పాటు పంచామృతాభిషేకం నిర్వహించి,పట్టు వస్త్రములు కట్టి ,సువాసనలు వెదజల్లేపుష్పాలతో, అలంకరణ గావించి,కుంకుమార్చన నిర్వహించి,ధూప, దీప, నైవేద్య ,కర్పూర హారతులు ఇచ్చి, భక్తులకుసర్వ దర్శన ఏర్పాట్లుచేస్తారని తెలిపారు.అనంతరం 11 గం"లకుశ్రీ లక్ష్మి నృసింహస్వామి కళ్యాణోత్సవం నిర్వహిస్తారని,ఈ కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు ఇద్దరికీ రూ"750/- లురుసుము చెల్లించికళ్యాణోత్సవం లో పాల్గొనవచ్చుమనితెలిపారు.అనంతరంఅన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు.సాయంత్రం 6 గం"లకుస్వామి అమ్మవార్లను గ్రామోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. రాత్రి 9గం" లకు ఏకాంత సేవ నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై. పురుషోత్తమరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసులు రామ ఫణి స్వామి పాల్గొన్నారు.

## ఘనంగా కిశోరి వికాస కార్యక్రమం నిర్వహణ

ప్రజా భూమి మార్కాపురం



మార్కాపురం చెక్ పోస్ట్ కోడ్‌నెం. 48 అంగన్‌వాడీ కేంద్రంలో కిశోరి వికాస కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా ప్రయోజనాత్మకంగా నిర్వహించ.బడింది. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ శ్రీమతి రామదేవి గారు నేతృత్వం వహించగా, అంగన్‌వాడీ వర్కర్ శ్రీమతి కృష్ణవేని, మహిళా పోలీస్ నర్మద, ఆశా వర్కర్లు సమిష్టిగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాలికల కోసం మ్యూజికల్ చెయర్స్ వంటి వినోదాత్మక మరియు బోధనాత్మక ఆటలు నిర్వహించగా విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగిందికార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని అభినందించిన సూపర్వైజర్ రామదేవి గారు, బాలికల సమగ్ర అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు సామాజిక చైతన్యం ఆత్మవిశ్వాసం,మరియు నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా కిశోరి వికాస కార్యక్రమాల ప్రాధాన్యతను ఆమె వివరించారు

## తెలుగు తల్లి ముద్దుబిడ్డ మురళి నాయక్ కు జోహార్లు

### కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ

ప్రజాభూమి,మార్కాపురం



మార్కాపురం పాకిస్తాన్ తో జరుగుతున్న ధర్మ యుద్ధంలో విరోచితంగా పోరాడుతూ వీరమరణం పొందిన పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలం గడ్డం తండా గ్రామ పంచాయతీలోని తల్లితాండ గ్రామానికి చెందిన ఇండియన్ ఆర్మీ జవాన్ ఎం మురళి నాయక్ కి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ శుక్రవారం న ఒక ప్రకటన లో శ్రద్ధాంజలి ఘటించి ఘనమైన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వంకర కృష్ణ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మురళి నాయక్ తెలుగు తల్లి నుదుటిన తిలకమయ్యారని తెలిపారు.వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

## కొటాల పంచాయతీలో పలు అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని..!

### సచివాలయం నుంచి ఆరోగ్య కేంద్రాన్ని ప్రైవేటు బిల్డింగులోకిమార్పు..

ప్రజాభూమి, చంద్రగిరి :





చంద్రగిరి మండల పరిధిలోని కొటాల గ్రామ పంచాయతీలో పలుఅభివృద్ధి పనులను స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని ప్రారంభించారు.కొటాల గ్రామపంచాయతీలోని గుర్రప్పగారి పల్లి, బందర్లపల్లి, కొటాల మాదిగవాడ గ్రామాలలో సుమారు కోటి రూపాయల అభివృద్ధి పనులకుశుక్రవారం ప్రారంభోత్స వానికి వచ్చిన ఎమ్మెల్యే పులివర్తి నానికి మండల అధికారులు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, ఘన స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పంచాయతీలలో అభివృద్ధిపనులు జరుగుతున్నాయన్నారు. గ్రామ పంచాయతీ సచివాలయం నుంచిప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అద్దె భవనంలోకి మార్చి నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని రిబ్బన్ కట్ చేసిప్రారంభించారు. గ్రామంలోత్రాగునీటి కోసం బోరు వేసి,బోరుకు మోటర్ బిగించి ప్రారంభించారు.అనంతరం నూతన కల్వర్టు నిర్మాణానికి భూమి పూజచేశారు.ఈ సందర్భంగాఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు, సిబ్బందికి తెలిపారు.ప్రజలు ఆరోగ్య కేంద్రంలో బీపీ ,షుగర్, క్యాన్సర్,వైద్య పరీక్షలు చేసుకొని ట్రీట్మెంట్ పొందాలన్నారు.ముఖ్యంగా స్త్రీలు ఓరల్,రొమ్ము పట్ల జాగ్రత్తపడి పింక్ బస్సు ద్వారా చెక్ అప్ చేసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు.కొటాల పి.హెచ్.సి లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ఆశా వర్కర్ల సేవలు మరువలేమనీ మీకు ఏ సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే ,సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని సిబ్బందికితెలిపారు. గత కొన్ని సంవత్సరా లుగా త్రాగునీటికి ఇబ్బంది పడుతున్నారని తెలిసిన వెంటనే గ్రామంలో బోరువేసామన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో వర్షాకాల సమయంలో ఐతేపల్లి – రంగంపేట మార్గమధ్యంలో పంచాయతీ పరిధిలోని కల్వర్టు కొట్టుకుపోయింది. గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు అధికారులకు గత పాలకులకు చెప్పిన పట్టించుకున్న దాఖలాలు లేవు. నూతనంగా కల్వర్టునిర్మించుకునేందుకు భూమి పూజ చేశామని తెలిపారు.ఈకార్యక్రమంలోడి ఎం హెచ్ ఓ బాలకృష్ణ నాయక్,ఎంపీడీవో వెంకటరత్నం,తహశీల్దార్ శివరామ సుబ్బయ్య,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ మురళీకృష్ణ,డాక్టర్లుప్రియాంక,రాజ్ కుమార్, కుసుమ, శిరీష, నాయకులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు,గౌస్ బాషా,సుధారాణి,సర్పంచగంగులమ్మ,సి హెచ్ఓ వెంకటమ్మ, ఎంపీహెచ్వో ఈశ్వరయ్య, చింతామణి, వెంకటేశ్వరరావు,శ్యామలతో పాటు స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎం లు,ఆశా వర్కర్లు,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లికి సారె సమర్పించిన ప్రతాప్ స్వామీజీ

ప్రజాభూమి,తిరుపతి,





తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. నాలుగో రోజు ఉదయం అమ్మవారికి ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపినాథ్ రెడ్ల మోహన్ రామ్ రెడ్డి దంపతులు ఆధ్వర్యంలో సారె సమర్పించారు అంతకమునుపు. స్థానిక నేరేళ్లమ్మ తల్లి ఆలయం వద్ద నుంచి కళాకారులు వివిధ రకాల వేషాలతో డప్పుల మోతలతో నృత్యాలు చేసుకుంటూ గంగమ్మ ఆలయం వద్దకు చేరుకొని అమ్మవారికి సారె సమర్పించి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీ రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డిలు మాట్లాడుతూ తిరుపతి గ్రామ దేవత గంగమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై మెండుగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఏడాది అమ్మవారికి సారె సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని తెలియజేశారు. అమ్మవారి దీవెనలతో సకాలంలో వర్షాలు కురిసి రాష్ట్ర దేశం సుభిక్షంగా ఉండాలని కోరారు. తదనంతరం బడి గుడి సేవా కార్యకర్తల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో కళాకారులు శాంబోలా హరినాథ్, కే ఎన్ రాజా, దీపక్ యాదవ్, సుబ్రహ్మణ్యం రెడ్డి, కొండే చెంగారెడ్డి కస్పా పద్మనాభం, కళ్యాణి, బ్రహ్మానంద రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, గంగాధర్, జయంత్ కుమార్, చంగల్ రాయలు పాల్గొన్నారు.

## 6 ,17, 18 వ తేదీల్లో శ్రీ శనీశ్వరాలయ నాలుగవ వార్షికోత్సవాలు

### 17వ తేదీ ముని వాహన సేవ

ప్రజాభూమి, రామచంద్రపురం



రామచంద్రపురం మండలం రాయల చెరువు పంచాయతీ ఛాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ శనీశ్వర ఆలయ నాల్గవ వార్షికోత్సవాలు ఈనెల 16, 17, 18 వ తేదీల్లో మూడు రోజులు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్య శర్మ తెలిపారు.

శుక్రవారం నాల్గువ వార్షికోత్సవం కరపత్రాలను సామాజిక సమరసత సేవ బృందంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ శనీశ్వర ఆలయ నాల్గవ వార్షికోత్సవంలో భాగంగా 16వ తేదీ గణపతి పూజ, గణపతి హోమం, శ్రీ శనీశ్వర స్వామివారికి తైలాభిషేకం ప్రత్యేక పూజలు, గోపూజ, విశేషాలు అభిషేకాలు, చండీ హోమం , పంచలోహ శ్రీ శనీశ్వర విగ్రహం, పంచలోహ మారుతీ విగ్రహం ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు. 17వ తేదీ హిందూ మత అతి పురాతన ఆచారమైన శ్రీ ముని వాహనం సేవ అత్యంత వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. మృత్యుంజయ హోమం , మహా పీఠాధిపతులు పూజ శ్రీ మాతాంగా నందగిరి స్వాములు ఉపదేశం జరుగుతుందని తెలిపారు. 18వ తేదీ శ్రీ ఆమూరి సుబ్రహ్మణ్యం వారి బృందంచే సంగీత విభాగం కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా సామాజిక సమరసత వేదిక అధ్యక్షులు ఎం లీలాకృష్ణ అడ్వకేట్ మాట్లాడుతూ ముఖ్యంగా సనాతన ధర్మం, హిందుత్వం , మానవత్వం ప్రతి ఒక్కరికి సమానమని ముఖ్యంగా శ్రీ శనీశ్వరాలయ ఆలయ ధర్మాధికారీ సుబ్రమణ్య శర్మ ఆధ్వర్యంలో మహా పీఠాధిపతులు మహా ఆశీస్సులతో 2700 సంవత్సరాల క్రితం శ్రీ మహా విష్ణు అవతారమైన శ్రీరంగంలో వెలిసిన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో జరిగిన మహా పవిత్ర ఆచారమైన ముని వాహనం సేవ, భక్తున్ని భగవంతునిగా పూజించే సేవ ను శ్రీ శనీశ్వర ఆలయ ధర్మాధికారి, సమరసత సేవా ఫౌండేషన్, సామాజిక సమరసత వేదిక, సంయుక్తంగా మహోన్నత కార్యక్రమం దైవం అందరికీ సమానమే అనే భక్తి మార్గంలో చేసే ఈ కార్యక్రమానికి తిరుపతి, చిత్తూరు జిల్లా ప్రజలు పాల్గొని స్వామి వారి కృపకి పాత్రులు కావాలని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలియజేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా సమరసత సేవ ఫౌండేషన్ సహ కన్వీనర్ బోడి రెడ్డి దామోదర్ రెడ్డి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు

## రాకేష్ చౌదరికి టిడిపి సభ్యత్వ నమోదు ద్వారా 5 లక్షల ప్రమాద బీమా మంజూరు

### రాకేష్ చౌదరి కుటుంబానికి చెక్కును అందజేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని..

ప్రజా భూమి,చంద్రగిరి:



చంద్రగిరి మండలం పరిధిలోని మామిడిమానుగడ్డ గ్రామానికి చెందిన కందులవారిపల్లి ఉప సర్పంచ్ రాకేష్ చౌదరి జనవరి 18 వ తేదీన ఏనుగుల దాడిలో మృతి చెందిన విషయం తెలిసిందే. రాకేష్ చౌదరి టిడిపి సభ్యత్వ నమోదు కార్డు ద్వారా కుటుంబసభ్యులు ప్రమాద భీమా నమోదు చేయించి రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి 5 లక్షల ప్రమాద బీమా మంజూరు చేసింది .చెక్కును ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగారాకేష్ చౌదరి కుటుంబసభ్యులకుఅందజేశారు.అనంతరం రాకేష్ తల్లి, భార్యలను వారి కుటుంబ స్థితి గతులను అడిగి తేలుకున్నరు. ఏమైన అవసరమైతే మండల నాయకులను కానీ, నన్ను కానీ సంప్రదించాలని రాకేష్ చౌదరి కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, గౌస్ బాషా,ఏ జీ బాల, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి

ప్రజాభూమి,తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తిరుపతి, పాకాల, చంద్రగిరి, రామచంద్రాపురంమండలాలకు సంబందించిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహయ నిధి ద్వారా సుమారు 27 లక్షల 59వేల 782 రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే పులివర్తి నాని .తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనారోగ్య, ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని కష్టకాలంలో మా కుటుంబాన్ని అడుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నాని కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన భాధిత కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ సైకత శిల్పం

ప్రజాభూమి,అనపర్తి




ఇటీవల పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతికారంగా మన భారత సైనికులు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఈరోజు రంగంపేటలో జై భారత్, జై జవాన్, భారత్ పంతం... ముష్కరుల అంతం! అన్న నినాదాలతో తూర్పుగోదావరి జిల్లా రంగంపేటకు చెందిన ప్రముఖ సైకత శిల్పి వారి అమ్మాయిలు సోహిత, ధన్యత (దేవిన సిస్టర్స్) సైకత శిల్పం రూపొందించారు. ఒకవైపు జవానును మరొకవైపు గర్జిస్తున్న మహిళను 10 గంటల సమయంలో మూడు యూనిట్ల ఇసుకతో ఈ సైకత శిల్పం రూపొందించినట్లు వారు తెలిపారు

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677